విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 239 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 1 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 239 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 1 TUESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# ఆ విద్యార్థికి అడ్మిషన్ ఇవ్వండి.. ఐఐటీ ధన్‌బాద్‌కు 'సుప్రీం' ఆదేశాలు



దిల్లీ: పేద దళిత విద్యార్థికి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఐఐటీ ధన్‌బాద్‌లో సీటు సాధించినా గడువులోగా రూ.17,500 ఫీజు కట్టలేక సీటు కోల్పోయిన విద్యార్థికి అడ్మిషన్ కల్పించాలని ఐఐటీ ధన్‌బాద్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.అయితే ఫీజు చెల్లించకుండా గత మూడు నెలలుగా ఏమి చేస్తున్నారని విద్యార్థి తరపు న్యాయవా దులను ప్రశ్నించింది.ఉత్తర్‌ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా టిటోరా గ్రామానికి చెందిన అతుల్‌కుమార్ రెండో, చివరి అవకాశంలో జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ చాటి ఐఐటీ ధన్‌బాద్‌లో సీటు సాధించాడు. సీటు ఖరారు చేసేందుకు జూన్ 24 లోపు రూ.17,500 ఫీజు కట్టాల్సి ఉండగా, దినసరి కూలీలైన అతడి తల్లిదండ్రులు గడువులోగా ఫీజు కట్టలేకపో యారు. దీంతో వారి నిస్సహాయతను చూసిన టిటోడా గ్రామస్థులు విరాళాలు వేసుకొని ఆ మొత్తం సమకూర్చారు. ఈలోగా ఫీజు గడువు ముంచుకువచ్చి ంది. దీంతో చివరిరోజుల్లో సాంకేతిక కారణాలతో ధన్‌బాద్ ఐఐటీ ఆన్‌లైన్ పోర్టల్ పనిచేయక అతుల్ ఆ మొత్తాన్ని సకాలంలో కట్టలేకపోయాడు. సీటు వచ్చినట్టే వచ్చి చేజారింది. సాయం కోసం విద్యార్థి జాతీయ ఎస్సీ కమిషన్‌ను, జేఈఈ పరీక్ష ఝార?ండ్‌లో రాసినందున అక్కడి లీగల్ సర్వీసెస్ అథారిటీని ఆశ్రయించాడు. జాతీయ ఎస్సీ కమిషన్ చేతులెత్తేయగా ఝార?ండ్ లీగల్ సర్వీస్ అథారిటీ ఈ ఏడాది ఐఐటీ మద్రాస్ ఈ పరీక్ష నిర్వహించినందువల్ల మద్రాస్ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. మద్రాస్ హైకోర్టు దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని కోరింది. దీంతో వారు సుప్రీంను ఆశ్రయించగా వాదనలు విన్న న్యాయస్థానం విద్యార్థికి అడ్మిషన్ కల్పించాలని ఐఐటీ ధన్‌బాద్‌ను ఆదేశించింది.

# ఎస్సీ, ఎస్టీల గ్రామాలకు స్మశాన భూములు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 30 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ ను అభ్యర్థించారు. 145 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటిలో కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మశాన భూములు కావాలంటూ ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనలపై జిల్లా కలెక్టర్ స్పందించారు. స్మశాన భూములు లేని ఎస్సీ, ఎస్టీలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. ప్రభుత్వ పోరంబోకు భూములను గుర్తించాలని, అలాంటి భూములు లేని పక్షంలో వాగు పోరంబోకు భూములను అధికారులు చూపాలన్నారు. వాగు పోరంబోకు భూములను అధికారికంగా ఇవ్వడం కుదరని నేపథ్యంలో పరివాహక ప్రాంతం వద్ద భూమిని కేటాయించిన తదుపరి అడంగులలో నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్టీలకు రేషన్



కార్డులు జారీ చేయాలన్నారు. ఆధార్ కార్డు లేకుంటే వారికి జనన ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి వెను వెంటనే ఆధార్ కార్డులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. గడువు దాటిన అర్జీలు జిల్లాలో ఉండరాదని హెచ్చరించారు. నాణ్యతతో పరిష్కరించక పోవడంతోనే 41అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. నిర్లిప్తత వీడాలని ఆయన సూచించారు. అక్టోబర్ ఒకటో తేదీన మంగళవారం ఉదయం పింఛన్ నగదు పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఐదున్నర గంటలకే సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.



# 130 మంది పోలీసులతో కార్డన్ సెర్చ్...

రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 30 : చీరాల డిఎస్పీ సారథ్యంలో ఏ.ఆర్ డి.ఎస్.పి ఎస్.చంద్రమోహన్, చీరాల వన్ టౌన్, టూ టౌన్, రూరల్, ఇంకొల్లు సీఐ లు, శ్రీనివాసరావు, నాగభూషణం, శేషగిరిరావు, రమణయ్య లు, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్ చీరాల వన్ టౌన్, టూ టౌన్, వేటపాలెం, ఇంకొల్లు, చిన్నగంజాం పోలీస్ స్టేషన్ ఎస్ఐలు,120 మంది సివిల్, ఏఆర్ పోలీస్ సిబ్బంది మొత్తం సుమారు 130 మంది పోలీసులు ఏకకాలంలో చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్ నగర్ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కార్డన్ సెర్చ్ లో భాగంగా నాటుసారా తయారీకి సిద్ధంగా చేసి భూమిలో పాతిపెట్టి ఉంచిన సుమారు 2000 లీటర్ల





బెల్లపు ఊటను వెలికితీసి ధ్వంసం చేశారని తెలిపారు. 30 లీటర్ల నాటుసారాను సీజ్ చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. జిల్లాలో గంజాయి, నాటుసారా, ఇతర అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామన్నారు. అందులో భాగంగా అనుమానిత ప్రాంతాలలో జిల్లా పోలీస్ అధికారులు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నారన్నారు. గతంలో చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్ నగర్ పరిసర ప్రాంతాలలో నేరాలకు పాల్పడుతున్న కొంతమంది వ్యక్తులు నివాసం ఉండడంతో పాటు నాటుసారా తయారీ, గంజాయి క్రయ, విక్రయాలకు పాల్పడుతూ పలు కేసులలో పట్టుబడినారన్నారు. అందువలన రామ్ నగర్ పరిసర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. గంజాయి, నాటుసారా క్రయ విక్రయాలకు పాల్పడిన, కలిగి వున్నా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయికి, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిసిన యెడల వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి గానీ, డయల్ 100, 112 లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ ప్రజలకు తెలియజేసినారు.



# రెజ్లర్లను కలవడానికి ఆయనకు 5 నిమిషాలు దొరకలేదా..?

## మోదీపై ప్రియాంక విమర్శలు



చండీగఢ్: హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులే మిగిలిఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార పీఠాన్ని సొంతం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే అంబాలలో కాంగ్రెస్ ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మోదీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు."మన దేశ స్టార్ రెజర్లు అసలు ఏం చేశారు..? న్యాయం కోసం రోడ్డుపై నిరసనలు తెలిపారు. అయినా, రెజ్లర్లను కలవడానికి ప్రధాని నరేంద్ర మోదీకి 5 నిమిషాల సమయం కూడా దొరకలేదు. ఇంతవరకు ఆయన ఒక్కసారి కూడా వారితో సమావేశం కాలేదు. రెజ్లర్లను భాజపా ప్రభుత్వం రోడ్డున పడేసింది. ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో ప్రజలంతా చూశారు. ఆత్మగౌరవం కోసం మీరంతా పోరాడుతున్నారు. (మిగతా 4వ పేజీలో)

# సచ్చిదానంద మూర్తి భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు

గుంటూరు : భారతీయతత్వ శాస్త్రంలో లౌకిక, అలౌకిక అంశాలతో పాటు... కాస్మాలజీ, మెటా ఫిజిక్స్ వంటి ఆధునిక శాస్త్రాలు కూడా ఉన్నాయని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు.గుంటూరు జిల్లా నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సచ్చిదానంద మూర్తి శత జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ విడుదల చేసిన పోస్టల్ కవర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. చైతన్యం, జ్ఞాన సముపార్జన అంశాల్లో భారత్ ప్రపంచంలోని చాలా దేశాల కంటే ముందంజలో ఉందన్నారు.

# పరువు నష్టం కేసు.. దిల్లీ నూతన సీఎంకు సుప్రీంలో ఊరట

దిల్లీ: పరువునష్టం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ , ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కు సోమవారం సుప్రీంకోర్టులో ఊరట లభించింది.ఈ కేసుకు సంబంధించి కింద కోర్టులో విచారణపై స్టే విధిస్తూ ఆదేశాలు ఇచ్చింది. దిల్లీ ఓటర్ల జాబితా నుంచి పలువురి పేర్లను తొలగించారంటూ వీరు చేసిన ఆరోపణల నేపథ్యంలో ఈ కేసు నమోదైంది.ఇది 2018 నాటి కేసు. అప్పుడు ఆప్ నేతలు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భాజపా ఆదేశాలతో వివిధ వర్గాలకు చెందిన 30 లక్షల మంది ఓటర్ల పేర్లను దిల్లీ ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. దీనిపై కమలం పార్టీనేత రాజీవ్ బబ్బర్ ఫిర్యాదు చేశారు. ఆ వ్యాఖ్యలతో తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం వాటిల్లిందన్నారు. ఈ కేసులో ఆతిశీ, కేజ్రీవాల్‌కు 2019లో ట్రయల్ కోర్టు నోటీసులు ఇచ్చింది. వాటికి వ్యతిరేకంగా ఆప్ నేతలు సెషన్స్ కోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. హైకోర్టులోనూ అదే పరిస్థితి ఎదురైంది. ప్రజాస్వామ్యంలో ప్రజలకు వాస్తవాలు తెలుసుకునే హక్కు ఉందని, ఈ తరహా అసత్య ప్రచారాలను అనుమతించరాదని అంటూ పరువునష్టం కేసును కొట్టివేయడానికి నిరాకరించింది. ఈ నేపథ్యంలోనే వారు సుప్రీంను



ఆశ్రయించగా.. విచారణపై స్టే విధిస్తూ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాలు ఇచ్చింది. అలాగే తమ స్పందన తెలియజేయాలని దిల్లీ పోలీసులు, రాజీవ్ బబ్బర్‌ను ఆదేశించింది.

# తిరుమల లడ్డుపై సుప్రీం వ్యాఖ్యలు వారికి చెంపపెట్టు: వైఎస్ షర్మిల

అమరావతి: తిరుమల లడ్డూ కల్తీపై ఇవ్వాళ సుప్రీంకోర్టు చేసిన సూచనల నేపథ్యంలో, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వానికి అనేక ప్రశ్నలు సంధించి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు.సుప్రీం ధర్మాసనం తిరుమల లడ్డూ విషయంలో చేసిన వ్యాఖ్యలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చెంపపెట్టు లాంటిదని వైఎస్ షర్మిల అభిప్రాయం వ్యక్తం చేశారు.తిరుమల లడ్డూ కల్తీ వివాదంపై కేంద్రం దర్యాప్తు చేయాలని, సిబిఐ తో విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ముందునుంచే వాదిస్తోందని ఆమె పేర్కొన్నారు . ఇవ్వాళ సుప్రీం ఇచ్చిన సూచన తో కాంగ్రెస్ పార్టీ డిమాండ్ కి బలం చేకూరినట్లయ్యిందని షర్మిల అభిప్రాయపడ్డారు. సిట్ దర్యాప్తు రబ్బర్ స్టాంప్ తప్పా.. విచారణకు ఉపయోగం లేదని షర్మిల అభిప్రాయపడ్డారు.సిబిఐ కి అప్పగిస్తేనే లడ్డూ కల్తీపై లోతైన దర్యాప్తు జరుగుతుందని వైఎస్ షర్మిల అభిప్రాయం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ కల్తీపై శ్రీవారి భక్తులు ఆందోళనలో ఉన్నారని,ఆందోళనలో ఉన్న కోట్లాది మంది



భక్తులకు నిజానిజాలు వెల్లడవుతాయని ఆమె పేర్కొన్నారు .కల్తీ ఎలా జరిగింది ? ఎక్కడ జరిగింది పాల్పడ్డ దొంగలు ఎవరు ? అన్నది బయటకు రావాలన్నారు.అంతేకాదు తక్కువ ధరకు కాంట్రాక్టు ఇవ్వడం వెనుక కారణం ఏంటి ?సిబిఐ రిపోర్ట్ ను ఎందుకు ఇంతకాలం దాచిపెట్టారు ? అనే విషయాలు కూడా బయటకు రావాలన్నారు. తిరుమల లడ్డూ వివాదంలో మత రాజకీయాలకు ఆజ్యం పోసింది ఎవరు ? ఇలాంటి ఎన్నో సందేహాలకు సమాధానం దొరకాల్సిన అవసరం ఉందన్నారు. నిందితులకు కఠిన శిక్ష పడాల్సిన అవసరం ఉందని వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు.దెబ్బతిన్న హిందువుల మనోభావాలు మీకు ముఖ్యం అనుకుంటే కూటమి సర్కార్ ఈ పని చెయ్యాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. మత రాజకీయాలు మీ అజెండా కాకపోతే లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే నేడు సుప్రీం ధర్మాసనం తిరుమల లడ్డు కల్తీపై చేపట్టిన విచారణలో అనేక కీలక వ్యాఖ్యలు చేసింది. తిరుమల లడ్డు ప్రసాదం వివాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. కల్తీ నెయ్యి వాడినట్లు ఆధారాలు ఉన్నాయా.?అంటూ ప్రశ్నించింది. కనీసం దేవుడిని అయినా రాజకీయాలకు దూరంగా ఉంచమని సూచించింది.

# పవన్ కల్యాణ్ మాటలను సమర్థిస్తున్నా: నాగబాబు

అమరావతి: హిందూ ధర్మం ప్రమాదంలో ఉందనడానికి లడ్డూ అంశం క్లైమాక్స్ లాంటిదని జనసేన జాతీయ కార్యదర్శి నాగబాబు అన్నారు. సనాతన ధర్మం బతకడం నేర్పించిందని, దానికి అన్యాయం జరుగుతోందనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారని తెలిపారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " పవన్ కల్యాణ్ మాటలను పూర్తిగా సమర్థిస్తున్నా. హిందూ దేవాలయాలు, ధార్మిక మండళ్లు హిందువులే నిర్వహించాలి. ప్రభుత్వాల నిర్ణయాలు కోట్లాది మంది హిందువులపై ప్రభావం చూపుతున్నాయనేదే పవన్ కల్యాణ్ బాధ.

# ఎడిటోరియల్

## నింద భోజనం

కొన్ని నైతిక బోధలు అన్నిచోట్లా కనబడతాయి. అబద్ధము ఆడరాదు. జీవహింస చేయరాదు... ఇలా! కానీ, వారణాసిలోని కబీర్ జన్మస్థలైన కబీర్ మఠ్‌కు వెళ్లినప్పుడు అక్కడ కనిపించే మొదటి నైతిక బోధ 'నిందలు వేయరాదు' అని!కబీర్ దాస్ తన ప్రబోధాలలో ఎక్కువగా అప్రమత్తం చేసింది నిందలు వేసే వారి గురించే!! 'వేయిమంది పాపులను కలిసినా ఫరవాలేదు నిందలు వేసే ఒక్కణ్ణి తప్ప. నిందలు వేసే వాని శిరము వేయి పాపాల పుట్ట' అన్నాడాయన.సిసలైన వేటగాడు ఉత్త చేతులతో ఇంటికొచ్చి నింద అడవి మీద వేయడు. ఆహార సేకరణ కాలంలో అనునిత్యం చెమటోడ్చి, రక్తం చిందించి ఆహారం సేకరించుకోవాల్సి వచ్చినప్పుడు ప్రతి బలహీన పురుషుడు నోటికి నేర్చిన మాట నింద. వేటే దొరకలేదు... నది పొంగింది... తేనెటీగలు తరుముకున్నాయి... బాణం దిగినా సరే పారిపోయింది.తర్వాతి కాలంలో సకల చేతగానితనాలకీ, అగణిత అప్రయోకత్వాలకీ చవటలు వెతుక్కునే అన్ని నిందలకూ కనిపెట్టుకున్న అడ్రస్ ఒకటి ఉంది. దాని పేరు ఖర్మ. నింద ఖర్మ మీద వేస్తే ఆ తర్వాత మన దేశంలో వేరే ఏమీ చేయనక్కర్లేదు. 'ఏం చేస్తామండీ ఖర్మ' అని తడవకోసారి అంటూ ఉంటే చాలు. సాఫల్య కర్మల కోసం కాదా కర్మ?అప్రయోజకత్వం అక్కసుకు సింహద్వారం. వైఫల్యం అహంకారానికి గొడ్డుకారం.కళ్లెదుట కష్టపడి పని చేసేవాడు, భార్యాపిల్లలను చక్కగా చూసుకునేవాడు, డబ్బు జాగ్రత్త చేసుకునేవాడు, తెలివిగా మసలుకునేవాడు, వ్యసనాలకు దూరంగా ఉండేవాడు, వచ్చిన విద్యను అంటిపెట్టుకుని ఉండేవాడు, తెగించి కొత్తదారులు కనిపెట్టేవాడు... వీళ్లంతా ముందుకు వెళుతుంటే విజేతలై అధిగమిస్తుంటే ఇవన్నీ చేయలేని, చేయరాని, చేసేందుకు కనీసం ప్రయత్నించి చూడని ప్రతి గాడిదకూ చేతికి అందే మారణాయుధం నింద. గెలిచినవాడిని ఓడించేందుకు ధర్మబద్ధమైన ఏ ఆయుధమూ లేని పరాజితుడు అంతిమంగా ప్రయోగించే పాశుపతాస్త్రం నింద. ఇది టీకా లేని క్రిమి. నాల్కల ద్వారా వ్యాపించే మహమ్మారి.పాఠశాల విద్య తద్వారా తెలుగు భాష ముందుకు సాగడానికి చిన్నయ సూరి ఆవిష్కృతం చేసిన అతి ముఖ్యమైన కృషి 'బాల వ్యాకరణం' వేలాదిగా అమ్ముడుపోవడం మొదలుపెట్టాక ఆయన మీద పడ్డ నింద– అది కాపీ రచన అని... అది వేరెవరో పండితుడు రాశాడు అని. చిన్నయ సూరి ఈ గండం నుంచి గట్టెక్కడానికి గురు సమానులైనవారి వైపు ఆశగా చూస్తే వారూ చేసిన పని 'అవును.. కాపీయే' అని నిందించడం.ఐదారేళ్లు చిన్నయ సూరి నిందను మోశాక నింద ఓడిపోయింది. చిన్నయ సూరి మిగిలాడు. ఒక వేశ్య రచన చేయుటయా... ఆస్థానాలలో ఆడే దేవదాసి కవిత్వం చెప్పుటయా అని నాటి పెద్దలకు ముద్దు పళని మీద ఆగ్రహం వచ్చింది. 'లోపల ఏముందో తర్వాత.. ముందు అశ్లీలం అని నింద వేయండి' అన్నారు. ఆ నిందను జయించి తెలుగు సారస్వతంలో తన స్థానం దక్కించుకోవడానికి 'రాధికా సాంత్వనం' ఎంత సాంత్వనం కోల్పోయిందని?తప్పులు, పొరపాట్లు చేయడం మానవ సహజం. పురాణాలూ ఈ సందర్భాలను ఎత్తి చూపాయి. రాముణ్ణి మాయలేడి వెంట పంపి సీత తప్పు చేసింది. ఆ తప్పు వల్ల ఆమెలో ఆందోళన జనించింది. ఆ ఆందోళన ఇంగితం కోల్పోయేలా చేసింది. ఎంతకూ రాని రాముని గురించి పరితపిస్తూ, రక్షణకు వెళ్లమని, 'నా మీద కన్నేసి నువ్వు కదలడం లేదు కదూ' అని లక్ష్మణుడి మీద నింద వేసే సరికి అతడు హతాశుడయ్యాడు.తర్వాతి కాలంలో ఈ సీతమ్మే ఘోర నిందను ఎదుర్కొంది. అగ్నిపునీతగా నిలిస్తే తప్ప నింద వదల్లేదు. సకల లీలా మాధవుండైన శ్రీకృష్ణుడు కూడా నిందచేసే లీలకు చకితుడయ్యి జాంబవంతుడితో యుద్ధానికి దిగాడు శమంతకమణి కోసం! ఆ మాటకొస్తే ఆడిన మాట తప్పాడన్న నింద వస్తుందన్న భయం లేకపోతే హరిశ్చంద్రుడు పడేవాడా అన్ని కష్టాలు? దేనికీ జడవనివాణ్ణి జడిసేలా చేయగలదు నింద.నిందలు ఎందుకు వేస్తారు అంటే అది చాలా సులభమైన పని కనుక అంటారు మనస్తత్వ శాస్త్రవేత్తలు. గుచ్చుకుంటున్న స్వీయ వైఫల్యాలకు కాసింత మలాము రాసుకోవడానికి ఎదుటివారికి మలం పూస్తారు ఇట్టివారు. అక్కసును, ద్వేషాన్నీ గెలుపుగా మార్చుకునేందుకు దేశాలపై, జాతులపై, మతాలపై, కులాలపై, వ్యక్తులపై, సార్థకులపై నిందలు వేస్తారు. నిందకు దండన అనుమతి ఉంది. చేతబడి చేస్తున్నారన్న నింద వేశాక ఊరంతా కలిసి వారిని చంపుతుంటారు.నింద బలిగోరుతుంది. విడిపోయి తమ దారి తాము చూసుకుందామనుకునే తోబుట్టువులు ఇవాళ సుపారీ ఇస్తున్నది నిందకే. నిందలు వేసేవారు పదేపదే నెగెటివ్ ఆలోచనల్లో చిక్కుకుని ఏమీ సాధించలేక చరిత్రహీనులుగా మిగులుతారనడానికి ఆధారాలున్నాయి. నేటి సోషల్ మీడియా అంతా నిందలు వేసే మందబుద్ధు లతో ఎంతగా నిండి ఉందంటే రోజూ వేల కొలది పోస్టుల పాపపుకూడు ఉడికి వడ్డనవుతున్నది.ఈ భోజనానికి ఎగబడుతున్న అమాయకులు ఎందరో. కవులు, రచయితలు ఎప్పుడైనా ఈ దారి తొక్కుతున్నారా ప్రయివేటు సంభాషణలను నిందలతో నింపుతున్నారా, చెక్ చేసుకోవాలి. మొదట నింద వేసినవారు సచ్ఛీలురు అయిపోవడం నింద సమకూర్చే అతి పెద్ద లాభం. అంత మాత్రం చేత నింద వేసిన వారు గెలిచినట్టు కాదు. మోసినవారు ఓడినట్టు కాదు. సదుద్దేశంతో సద్విమర్శ చేసేవారిని ఇంటిలో నాటే చెట్టంత దగ్గరగా ఉంచుకోమన్నాడు కబీర్ దాస్. సమాజం సద్విమర్శతో నిర్మితమవుతుంది. నిందతో కాదు. నింద నిందపడి పాడుగానూ!

# రైతులను,రైతు కూలీలను ఆదుకోవాలి...

### వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



రాయల్ జర్నలిజం,సంబేపల్లి , సెప్టెంబర్ 30:–రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులవల్ల కరవు ఏర్పడడంతో దుర్భర పరిస్థితులను రైతులు ఎదుర్కొంటున్నారన్నారు. రాయచోటి నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అందివ్వ లేదని, ప్రతి రైతుకూ ఒకే విడతలో రూ 20 వేలు రైతు భరోసా క్రింద వెంటనే చెల్లించాలని కోరారు.ఖరీఫ్ సీజన్ కూడా ముగింపు దశకు వచ్చిందన్నారు.ఇప్పటి వర్షాభావ పరిస్థితులు ఇలానే కొనసాగితే రానున్న వేసవిలో తీవ్ర ఇబ్బందులును ఎదుర్కోవడంతో పాటు త్రాగునీటి సమస్యలు తీవ్రంగా తలెత్తుతాయన్నారు.భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, జూలైలో వేలాది ఎకరాల్లో సాగుచేసిన వేరుశనగ పంట, ఇతర పంటలు పూత వచ్చే కీలక దశలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో పంట పూర్తిగా నిలువునా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు తీవ్ర నష్టాలు పాలయ్యారని తెలిపారు. అలాగే నియోజక వర్గంలో ప్రధాన పంట అయిన వరి వేలాది ఎకరాల్లో సాగు చేయగా 45 రోజులు పాటు చినుకు పడకపోవడంతో వరి పంట కూడా పూర్తిగా ఎండిపోయి రైతులు నష్టాలనుమూటగట్టుకున్నారని వివరించారు. వ్యవసాయ బోర్లలో నీటిమట్టం అడుగంటు పోవడంతో సాగు చేసిన టమోటా ఇతర కూరగాయల పంటలు ఎండిపోవడంతో పొలాలపైనే ఈ కూరగాయల పంటలను వదిలివేశారన్నారు.మామిడి ఇతర పండ్ల తోటలు తీవ్ర వర్షాభావంవల్ల ఎండిపోతున్నాయని చెప్పారు. వర్షాలు లేనందువల్ల రైతులు పంట వేసినా, వేయకున్నా,ఈ క్రాప్ బుకింగ్ కు సంబంధం లేకుండా ప్రతి రైతుకూ ఎకరాకు రూ 10 వేలు నష్ట పరిహారం చెల్లించాలని, ఉచితంగా బోర్లు వెయ్యాలని, పండ్లతోటల రైతులకు ఎకరాకు రూ 20 వేలు చొప్పున పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం ఆలోచనలు చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ పంట నమోదు కార్యక్రమంలో వివక్ష చూపించినట్లుగా రైతులు ఆందోళనచెందుతున్నారన్నారు. కరవు పరిస్థితులవల్ల పంటలు వెయ్యలేని పరిస్థితులున్న నేపథ్యంలో ప్రతి ఎకరాకు పరిహారం అందివ్వాలని డిమాండ్ చేశారు.అరకొర ఉన్న నీటి వసతులతో పంటలు సాగుచేసుకున్న పంటలు రాక ఎండిపోతున్నాయని, మరోవక్క పండ్ల తోటలు దెబ్బతింటున్నాయన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా ఈప్రభుత్వంలో ఇప్పుడు ఎటువంటి సంక్షేమ పథకాలు పూర్తిగా అందక పోవడంతో రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులను, కష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్యులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా నిత్యావసర సరుకుల ధరలను వీలైనంతవరకు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ప్రతి రైతునూ,రైతు కూలీలను ఆదుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# లిలక్కిరెడ్డిపల్లి లో ముత్తూట్ పైనాన్స్ బ్యాంక్ సేవలను ప్రారంభించిన డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్30 లక్కిరెడ్డిపల్లి లో నూతనంగా ఏర్పాటుచేసిన ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంక్ సేవలను రాయచోటి నియోజవర్గ టిడిపి యువ నాయకుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు ప్రారంభించారు. డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ కస్టమర్లకు మంచి సేవలును అందించి అభివృద్ధి చెందాలని అన్నారు. రైతులకు, మండల ప్రజలకు తక్కువ రేటుతో వడ్డీ రుణాలు అందించి మండల ప్రజలు ఆర్థికంగాఎదిగేందుకు కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని ముత్తూట్ ఫైనాన్స్ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు మదన్ మోహన్, రాజంపేట డాక్టర్ సెల్ అధ్యక్షుడు షఫీ నాయక్, ముత్తూట్ ఫైనాన్స్ బిల్డింగ్ ఓనర్ సెల్లు శ్రీనివాస్ యాదవ్, ముత్తూట్ బ్రాంచ్ ఫైనాన్స్ మేనేజర్ బండి నరేష్,కొమ్మణ పల్లి శివశంకర్, చెల్లు సురేంద్ర, టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్, కావున ఆంజనేయులు, గంగమ్మ గుడి పూజారి ఆదిమూలపు రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారుప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి లో నూతనంగా ఏర్పాటుచేసిన ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంక్ సేవలను రాయచోటి నియోజవర్గ టిడిపి యువ నాయకుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు ప్రారంభించారు. డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ కస్టమర్లకు మంచి సేవలును అందించి అభివృద్ధి చెందాలని అన్నారు. రైతులకు, మండల ప్రజలకు తక్కువ రేటుతో వడ్డీ రుణాలు అందించి మండల ప్రజలు ఆర్థికంగాఎదిగేందుకు కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని ముత్తూట్ ఫైనాన్స్ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు మదన్ మోహన్, రాజంపేట డాక్టర్ సెల్ అధ్యక్షుడు షఫీ నాయక్, ముత్తూట్ ఫైనాన్స్ బిల్డింగ్ ఓనర్ సెల్లు శ్రీనివాస్ యాదవ్, ముత్తూట్ బ్రాంచ్ ఫైనాన్స్ మేనేజర్ బండి నరేష్,కొమ్మణ పల్లి శివశంకర్, చెల్లు సురేంద్ర, టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్, కావున ఆంజనేయులు, గంగమ్మ గుడి పూజారి ఆదిమూలపు రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం ప్రాణదానం



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 30: రాయచోటి పట్టణంలో దీప బ్లడ్ బ్యాంక్ లో బి పాజిటివ్ అబ్దుల్ కలాం అనే యువకుడు తన స్నేహితురాలు మోక్షిత జన్మదిన వేడుకల్లో భాగంగా స్వయంగా రక్తదానం చేశారు మీ నేస్తం సేవా సంస్థ వ్యవస్థాపకుడు భూపతి యాదవ్ మాట్లాడుతూ వర్ష కాలం విష జ్వరాలతో రక్త కొరత ఎక్కువ ఉంటుంది ఇ లాంటి సమయం లో అబ్దుల్ కలాం ముందుకి వచ్చి రక్త దానం చేసి మరొకరికి ఉపయోగపడుతుంది అన్నారుకమిటీ సభ్యుడు మస్తాన్ మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా ముందుకి వచ్చి రక్త కొరత రాకుండా చేయవచ్చు అన్నారు అంతరం వారిని అభినందంచి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమలో చంద్రమోహన్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సులోచన పాల్గొన్నారు

# జిల్లాస్థాయి క్రీడా పోటీలకు సంబేపల్లి హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



రాయల్ జర్నలిజం,రాయచోటి సెప్టెంబర్ 30:జిల్లాస్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో సంబేపల్లి హైస్కూల్ నుండి 6 మంది విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ మండల స్థాయి, క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. సోమవారం పాఠశాలలో ప్రత్యేకంగా వీరిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన వారిలో ఖోఖో నందు అండర్ 14 విభాగంలో పవన్ కుమార్, అండర్ 17 విభాగంలో చైతన్య, కబడ్డీ నందు నాగచైతన్య రెడ్డి, అథ్లెటిక్స్ అండర్ 17 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో నిరంజన్, 1500 మీటర్లలో రెడ్డి రహిమాన్, 3000 మీటర్లలో రాజు అను విద్యార్థులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సురేంద్ర రాజు, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయ సారథి రెడ్డి, విజయ భాస్కర్, దేవ ప్రసాద్ రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

### తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం సెప్టెంబర్30: లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాలుగా మంత్రిగారు సహకారంతో అభివృద్ధి చేసి ఎటువంటి సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తామని మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలంలో త్రాగునీరు, కరెంటు, ఉచిత వైద్యం, రవాణా, డ్రైనేజీ సమస్యలు లేకుండా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్య కొరకు బోర్లు వేసి త్రాగునీరు సరపరా చేయడం జరజరుగుతుంది . అసంపూర్తిగా ఉన్న రాయచోటి చాగలమర్రి హైవే ను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని దానిపై మంత్రిగారు సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్లతో మాట్లాడి ఇప్పటికే పనులు ప్రారంభించారని వీలైనంత తొందరగా హైవే పనులు మంత్రిగారు సహకారంతో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు యనమల మదనమోహన్, రాజంపేటడాక్టర్ సెల్ కార్యదర్శి డాక్టర్ శశినాయక్, నసిరుద్దీన్, మక్సూద్, కావలి ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి ఎనమల విశ్వనాథ్,నజీర్, తెలుగుదేశం పార్టీకార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత పరిష్కారం గా నీరు అందించాలి



రాయల్ జర్నలిజం ఒంటిమిట్ట సెప్టెంబర్ 30: నేడు ఒంటిమిట్ట మండలంలో బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత పరిష్కారంగా మీరు అందించాలని ఒక మంచి ఉద్దేశంతో 2014 ఇండియా ప్రభుత్వంలో ఇది ప్రారంభించడం జరిగింది గత ప్రభుత్వంలో ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది ఆ పైపులన్నీ తుక్కుబట్టిపై ఉన్నాయని అలాంటి వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి అవసరమన్న చోట కొత్తగా పైపులు వేసి జరుగుకు నీరు అందించాలని భక్తులకు అందరికీ ఇది ఉపయోగపడుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు బిజెపి సీనియర్ నాయకులు పాటురు గంగిరెడ్డి , సుబ్బారెడ్డి యువ నాయకులు భాను ప్రకాష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణి



రాయల్ జర్నలిజం,రాయచోటి సెప్టెంబర్ 30:నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్(ఎన్.ఎం.ఎం.ఎస్) పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అధ్యయన పుస్తకాలను ఏకలవ్య ఫౌండేషన్ వారు ఉచితంగా అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సాయంత్రం ఎన్. ఎం. ఎం. ఎస్ పరీక్షకు హాజరవుతున్న 27 మంది విద్యార్థులకు 6000 విలువగల ఈ అధ్యయన పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఆర్ఐ శశిభూషణ్ కుమార్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే పోటీపడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది అన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ సేవలు చాలా గొప్పవి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి,ఉపాధ్యాయినిఉపాధ్యాయులు,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# నవీన్ న్యూరో కేర్ ఉచిత వైద్య శిబిరం



ఒంటిమిట్ట సెప్టెంబర్ 30 రాయల్ జర్నలిజం: కడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కడపకు చెందిన నవీన్ న్యూరో ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. మండలంలోని నలుమూలల నుండి వ్యాధిగ్రస్తులు వచ్చి వారికి తన సమస్యలను విన్నవించారు. ఆయన పరిశీలించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందు బిళ్ళలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ అరికాళ్ళలో తిమ్మిర్లు, నడుము నొప్పి, పక్షవాతము, , తలనొప్పి, బుద్ధి మాంజము తదితర వ్యాధులకు మందులు పంపిణీ చేస్తున్నామని వారు తెలిపారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని పలు గ్రామాల నుండి ప్రజల అధికంగా వచ్చి మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాటిక వెంకటరమణ, నాగముణి, చెంచయ్య, ఈశ్వర్ నవీన్ న్యూరో కేర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు, నాన్ పర్మినెంట్ కార్మికుల ఆందోళన

రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 30: రాయచోటి , కలక్టరేట్ సిఐటియు జాతీయ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు, పారిశ్రామిక కార్మికులు, నాన్ పర్మినెంట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు అనంతరం ఉమ్మడి వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ గారికి అందించారు. ఈ ఆందోళనను ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా అధ్యక్షులు సి హెచ్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిస్కమ్ నాయకులు కె. సుబ్రహ్మణ్యం రాజు నారాయణ ప్రకృతి వ్యవసాయఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మధుకర్ సమగ్ర సర్వ శిక్ష అభియాన్ జిల్లా అధ్యక్షులు మురళి మోహన్ రాజు మున్సిపల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీదేవి గెస్ట్ లెక్చర ర్స్ జిల్లా ఇంచార్జి రహంతుల్లా సి ఐ టి యు జిల్లా ఉ పాధ్యక్షు లు యస్ ఓబుళమ్మ అంగనవాడి యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి. భాగ్యలక్ష్మి లు మాట్లాడుతూ పర్మినెంట్ ఉద్యోగులు చేసే పనినే కాంట్రాక్టు ఉద్యోగులతో పని చేయిస్తున్నప్పుడు పర్మనెంట్ ఉద్యోగులకు ఇచ్చే అన్ని సదుపాయాలు




కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని సుప్రీంకోర్టు 2013లో ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో ఏ డిపార్ట్మెంట్ లో కూడా అమలు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వాలే ఉద్యోగుల శ్రమను దోచుకోవడం అన్యాయమన్నారు. ఈ ఆందోళన దేశవ్యాప్తంగా 660 జిల్లాలలో జరుగుతుందని, ఐక్య కార్యచరణ దిశగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు మాత్రం నెల జీతం రెండు లక్షలు తీసుకుంటుంటే, కనీస వేతనం 26వేలు మాత్రమే అడుగుతున్నామని, అదికూడా చెల్లించకపోతే పెరుగుతున్న ధరలతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కాంట్రాక్టు ఉద్యోగులు చనిపోతుంటే కుటుంబాలు రోడ్డునపడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్కరూపాయి సహకారం కూడా అండడంలేదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లు రాష్ట్రంలో అమలు చేయడానికి నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. 50 లక్షల మందికి ఉపాధి కల్పించే పారిశ్రామిక కార్మికులకు వేతన సవరణ చేసి 15 ఏళ్లు దాటిందని, తక్షణం కనీస వేతన సలహా మండలి నియమించి షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికులకు వేతన సవరణ చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు అన్ని పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని కోరారు. 240 రోజులు సర్వీసు పూర్తి చేసుకున్న ప్రతి కాంట్రాక్టు ఉద్యోగిని, కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికు లకు 2022 అరియర్స్ బకాయిలు సబ్ స్టేషన్ లకు వాచ్ మెన్లు కేటాయిన్ చాలన్నారు. గ్రీన్ అంబాసిడర్ లకు 15 వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్ జీతాలకు 50% వినియోగించాలన్నారు. సమగ్ర శిక్ష మహిళా ఉ ద్యోగులకు ప్రసూతి సెలవులు మరియు చనిపోయిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉపాధి ఇవ్వాలన్నారు. ఎనిమిది గంటలు పని అమలు చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు 15 నెలల పెండింగ్ బకాయిలు మరియు ప్రమాదభీమా కల్పి%శీ%చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లలో ని గెస్ట్ ఫాకల్టీ ని రెగ్యులర్ చేయాలని కోరారు. మున్సిపల్ వర్కర్స్ పి యఫ్ బకాయిలు చనిపోయిన వారి కుటుంబ%శీ% లో ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఆర్ డబ్లు యస్ వారికి పెండింగ్ జీతాలివ్వాలని తెలిపారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వారు రెగ్యులర్ అయ్యేందుకు చేసే పోరాటలకు సిపిఎం సంపూర్ణ సహకారం ఇస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. మణి లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమా%శీ% లో విద్యుత్ నాయకులు ఖదీర్, సుబ్బారెడ్డిఆనంద్ పెద్దిరెడ్డి రవి ప్రభాకర్ రెడ్డి జగదీశ్ రామాంజులు ఈశ్వరయ్య సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు అలీ రమణ నర సింహులు భాస్కర్ ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు సిద్దయ్య నాగరాజు వెంకట్రామిరెడ్డి కృష్ణయ్య పద్మావతి ధనశేఖర్ అంగన్వాడీ లు ఖాజాబీ విజయమ్మ సిద్దమ్మ అరుణ గ్రీన్ అంబసిడర్ లు శేఖరనాయక్ రెడ్డెయ్య ఖాదర్ వలి హమాలీ నాయకులు మాధవయ్య వి ఓ ఏ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకిపురం మండల మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక

### జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం



రాయల్ జర్నలిజం, (వాల్మీకిపురం), సెప్టెంబర్ 30:ఎస్.సి. వర్గీకరణ విషయంలో ఇచ్చిన తీర్పు చెల్లబోదని ఈ విషయంలో మాలలు అంతా ఐకమత్యంతో కలిసి పోరాడాలని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం పేర్కొన్నారు. ఆదివారం వాల్మీకిపురంలో మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, సమావేశం నిర్వహించారు. స్థానిక పాత బస్టాండు వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా జై మాల మహానాడు నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో యమలా సుదర్శనం మాట్లాడుతూ మాలలకు వ్యతిరేకంగా వచ్చే తీర్పులను ఖండిస్తున్నామన్నారు. అన్ని దళిత సంఘాలు ఐక్యమై పోరాడి హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాలలు అందరూ ఐక్యతగా ఉంటే ప్రభుత్వాల నుండి తమ హక్కులను సాధించుకునేందుకు మార్గం సులభం అవుతుందన్నారు. అనంతరం మాల మహానాడు నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

**వాల్మీకిపురం మండల కమిటీ:**పీలేరు నియోజకవర్గం ఇంచార్జి గెడి చిరంజీవి, మండల అధ్యక్షులు గుమ్మడి నాగార్జున, మండల యూత్ లీడర్ ప్రవీణ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గురు సత్య (నాని), మండల ఉపాధ్యక్షులు మోహన్ మద్దెల చెరువు పల్లి, అశోక్, గుండ్లూరు మహేష్, కేవీ రమణ, మండల ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ విఠలం, కోశాధికారి జి. శ్రీనివాసులు తాటిగుంటపల్లి, మండల అధికార ప్రతినిధి వేమ నారాయణ, మండల కార్యదర్శి రెడ్డిశేఖర్, వేమన్న, ఆరమడక మనోహర్, గౌతమ్ విఠలం, కమిటీ సభ్యులు:శ్రీనివాసులు కోటపల్లి, జయ చంద్ర, సుదాకర్, శివకుమార్,ప్రసాద్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిండెంట్ యమలా సుదర్శనం. రాయలసీమ కన్వీ నర్ యమలా చంద్రయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శివయ్య, ఉపాధ్యక్షులు గుండా మనోహర్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా అధికార ప్రతినిధి మల్లెల మోహన్, జిల్లా కార్యదర్శులు సుధాకర్, శ్రీనివాసులు, నాయకులు బీవీ రమణ, గాంధీపేట రఘు, నరేష్, హరి, నాగార్జున ప్రవీణ్, మద్దెల రవి, గెడి చిరంజీవి, సుధాకర్ మార్టిన్, రవి, అశోక్, సూరి, వివిధ మండలాల సంఘం నాయకులు, యువత పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని అభినందించిన జె ఎన్ టి యు ఫిజికల్ డైరెక్టర్

రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 30:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగపు నాలుగవ సంవత్సరం విద్యార్థి పి.ఫిర్దోస్ ఖాన్ అండర్ జేఎన్టీయూఏ యూనివర్సిటీ లెవెల్ షటిల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికయ్యాడని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపికైన కళాశాల విద్యార్థి ని జె.ఎన్.టి.యు అనంతపురం ఫిజికల్ డైరెక్టర్ బి. జోజి రెడ్డి అభినందించారని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులు తరగతి అంశాలతో పాటు క్రీడల యందు కూడా ఆసక్తి మరియు ప్రతిభ కనపరచడం వలన క్రీడల కోటాలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుకో వచ్చని మరియు శారీరక, మానసిక ఉ ల్లాసం పొందవచ్చని అభిప్రాయపడ్డారు . భవిష్యత్తులో ఈ విద్యార్థికి




యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేసి పథకాల సాధనకు ప్రోత్సాహాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు . ఎంపికైన విద్యార్థిని కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## ఏలూరు ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన యం. అచ్యుత అంబరీష్



ఏలూరు, సెప్టెంబరు, 30: ఏలూరు డివిజన్ ఆర్డిఓగా నియమితులైన యం. అచ్యుత అంబరీష్ సోమవారం ఏలూరు ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏలూరు డివిజన్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన యం. అచ్యుత అంబరీష్ కు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆర్డీవో అచ్యుత అంబరీష్ జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ డి. పుష్పమణి వారిని కలిసి పూల మొక్కలను అందజేశారు.

## ప్రభుత్వ విద్య పరిరక్షణకై పోరాడుదాం: రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి కోటేశ్వరరావు




రాయల్ జర్నలిజం, సంబేపల్లి, సెప్టెంబర్ 30 : విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పసుపులేటి కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విద్యను కార్పొరేట్ మయం ప్రైవేట్ మయం చేస్తున్నారని వారు అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించకపోగా క్రమంగా ప్రతి బడ్జెట్లో విద్యారంగానికి నిధులు తగ్గిస్తూ రావడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికే నూతన జాతీయ విద్యా విధానం పేరుతో 117 జి. ఓ తో దాదాపుగా 5వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసి ఉపాధ్యాయులను కుదించింది. తద్వారా ఏకోపాధ్యాయ పాఠశాలలు అవతరించాయని అందువల్లనే ప్రాథమిక విద్యకు విద్యార్థులు దూరమవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దుచేసి వేలాదిమంది పేద మధ్యతరగతి విద్యార్థుల నోటి దగ్గర ముద్దను లాగేసిందని ఇప్పుడు కొత్తగా ఏర్పడినంటి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలుపరిచి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పీ.జీ ఎంసీఏ ,ఎంబీఏ ,ఎం కామ్, ఎమ్మెస్సీ , చదువుకున్న విద్యార్థులకు జీవో నెంబర్ 77 వలన ఫీజు రియంబర్స్మెంట్ అందడం లేదని అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దుచేసి ఉ న్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ప్రారంభించి రోజుకు ఒక మనిషికి సగటున 90 రూపాయలు ఖర్చు చేస్తున్నదని కానీ ఈ దేశ భవిష్యత్తును నిర్మించే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మాత్రం నిధులు మంజూరు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లావ్యాప్తంగా దాదాపు 75% వసతి గృహాల విద్యార్థులు అద్దభవనాల్లో జీవనం సాగిస్తున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు అందించడం లేదని అందువల్లనే ఖైదీల కంటే హీనంగా హాస్టల్లో నందు పౌష్టికాహార లోపంతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని వెంటనే వసతి గృహాల విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేసి వసతి గృహాలకు శాశ్వత భవనాలను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. దేశ జిడిపి లో విద్యారంగానికి ఆరు శాతం నిధులు ఖర్చు చేయవలసి ఉన్న కూడా నిధులు ఇవ్వకుండా విభజన హామీల అమలు చేయకుండా ఒక శాతం ఉన్న కార్పొరేట్ల బడ్జెట్ మాత్రమే అమలు పరుస్తున్నదని కడప ఉక్కు పరిశ్రమ ,అనంత సెంట్రల్ యూనివర్సిటీ, పెట్రోలియం యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించడం లేదని ఉద్యోగ ఉపాధి కల్పన మాట లేదని అసహనం వ్యక్తం చేశారు. అందుకే విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ విద్యను పరిరక్షించుకునేందుకు విద్యార్థులు అందరూ ఏకదాటిపైకి వచ్చి పోరాటం చేయాలని ఈనెల 28 ,29వ తేదీల్లో రాజంపేట పట్టణంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా రెండవ మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరిగిందని ఈ మహాసభలలో అన్నమయ్య జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ప్రశాంత్, మాధవలను , ఉపాధ్యక్షులుగా బాలసుబ్రమణ్యం గంగారాని వినోద్ లను సహాయ కార్యదర్శిగా వినయ్ గణేష్ ప్రవీణ్ లను కోశాధికారిగా కమలాకర్ ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## రాముని అడుగుజాడల్లో లక్షణ్ ని అభివృద్ధి మార్క్



రాయల్ జర్నలిజం మాధవరం సెప్టెంబర్ 30: రాయచోటి నియోజకవర్గం మాధవరం గ్రామం లో తాగునీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నామని డబ్బులు ఇచ్చి మరి నీటిని కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని గత ప్రభుత్వంలో తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని.. ఇప్పుడైనా మాకు సరైన న్యాయం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు...సమస్య విన్న వెంటనే బోరు బండి పంపించి బోరు వేయమని చెప్పడంతో గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు..రాయచోటి నియోజకవర్గం లో తాగునీటి సమస్య పరిష్కార దిశగా అడుగులు వేస్తున్న రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఆయన సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ..బోర్ వెల్ కు పూజలు చేసి ప్రారంభిస్తున్న గ్రామస్తులు, ప్రజలు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు.

## సివిల్ రైట్స్ డే ని నిర్వహించాలి



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 30: జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో, ప్రతినెల చివరి రోజున నిర్వహించాల్సిన సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని చేపట్టాలని, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు దళిత హక్కుల పోరాట సమితి అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ, సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని ప్రతినెలా చివరి రోజున ప్రతి మండలంలో, ఏదో ఒక గ్రామంలో నిర్వహించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎలక్షన్ కోడ్ రాక మునుపు జిల్లాలో అరకొరగా నిర్వహించారని తెలిపారు. ఎన్నికల కోడ్ అనంతరం నూతన తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు నాలుగు నెలలు పూర్తి అవుతున్నా, జిల్లాలో ఏ ఒక్క మండలంలో కూడా సివిల్ రైట్స్ డే కార్యక్రమం జరగడం లేదని అన్నారు. అందువలన ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో ఒకటైన సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని, ఇక నుండైనా ప్రతి మండలంలో జరిగే విధంగా చర్యలు తీసుకుని, చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, వారి సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా కృషి చేయాలని కలెక్టర్ కు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పెద్ద గంగులయ్య, శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంద సేవ సమస్త నెలసరి సమావేశం

లక్కిరెడ్డిపల్లె: సెప్టెంబర్30 రాయల్ జర్నలిజం: మండలంలోని స్థానిక మానవతా ఆఫీస్ నందు (నలంద స్కూల్) నెలసరి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం నందు చైర్మన్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని తెలియజేసినారు. మానవ సేవ అభివృద్ధి పథంలో నడవాలంటే ముందుగా సభ్యత్వాలు విరివిగా చేయాలని తెలియజేశారు. కేంద్ర కమిటీ సభ్యుడు వై ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ గత నెలలో చేసిన సేవా కార్యక్రమములపై సమీక్ష మరియు తరువాత నెలలో చేయబోవు కార్యక్రమాలపై తెలియజేశారు. తరువాత జమా ఖర్చుల వివరాలు కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు షఫీ నాయక్ మాట్లాడుతూ ఒక మెడికల్ క్యాంపు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు పర్మినెంట్ రూము ఏర్పాటు నిర్మాణం కొరకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. సన్మానం :- మానవతా స్వచ్ఛంద సేవా సంస్థల్లో ఇప్పటివరకు 28 సార్లు రక్తదానం చేసినటువంటి, అలాగే ఇతర సభ్యులు ఎవరైనా రక్తం కావాలంటే వారికీ ఇతర సభ్యుల నుంచి రక్తం అందిస్తున్న పకీరయ్య కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం కేంద్ర కమిటీ సభ్యుడు



వై ప్రసాద్ యాదవ్, అధ్యక్షుడు %వీణ% షఫీ నాయక్ కార్యదర్శి ఆదిమూలం. రామచంద్ర కోశాధికారి పి. రవిశంకర్ సంయుక్త కార్యదర్శి. గంగిరెడ్డి ఈసీ ఎడ్యుకేషన్ - గోవిందు నాగరాజు, జిల్లా సభ్యులు ఆరె. శివయ్య, రామాంజనేయులు, డైరెక్టర్స్ వివి రమణారావు, రాముడు, శ్రీరాములు, బండపల్లి శ్రీనివాసులు, సాయి చరణ్, రక్తదాత పకీరయ్య, సభ్యులు ఆదిమూలం. రెడ్డి శేఖర్, విశ్వనాథ్, రెడ్డయ్య, జయన్న, వేణు, శివ, గంగయ్య, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో తాగునీటి సమస్యకి శాశ్వత పరిష్కార



రాయల్ జర్నలిజం మాధవరం (జురుకు వాండ్ల) సెప్టెంబర్ 30:గ్రామ నాయకుల ద్వారా సమస్య తెలుసుకున్న రాష్ట్రం రవాణా క్రీడా శాఖ మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించడంతో రాయచోటి నియోజకవర్గం మాధవరం గ్రామం లో జురుకు వాండ్ల పల్లి, మద్యంవాండ్లపల్లి కురవపల్లి, మాధవరం కస్పా లో బోరు వేయడానికి బోరువెల్ ని పంపించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సమస్యపై వెంటనే స్పందించడం పై గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. బోర్ వెల్ కు పూజలు చేసి ప్రారంభిస్తున్న గ్రామస్తులు, మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# అన్నమయ్య జిల్లాకు మణిహారం హార్సలీ హిల్స్

- అందాల హరివిల్లు ..హార్సలీహిల్స్
- అన్నమయ్య జిల్లాకు మణిహారం .. హార్సలీహిల్స్
- నాటి ఏనుగు మల్లమ్మ కొండే నేటి హార్సలీహిల్స్.
- అధునాతన సౌకర్యాలు గల అతిథి గృహాలు, రెస్టారెంట్లు, పంక్షన్ హాళ్లు : చిల్డ్రన్స్ పార్కులు

కొత్తకోట. సెప్టెంబర్ 30 రాయల్ జర్నలిజం: ఆ ప్రాంతం సముద్ర మట్టానికి 4312 అడుగుల ఎత్తు లో ఉంది. ఎండాకాలం లోను ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి ఉండడంతో పాటు పచ్చని చెట్లు,పక్షుల కిలకిలా రావాలు, అందమైన లోకేషన్లతో ఆంధ్రా ఊటీగా అలరారు తున్నది. చలికాలంలోఅతితక్కువ గా 3డిగ్రీల ఉష్ణోగ్రతలు, వేసవికాలంలో32డిగ్రీలు దాటని ఉష్ణోగ్రతలు. చల్లనిగాలులు,పచ్చని చెట్లు, కొండలు,లోయలు ఇలా ఎన్నో ఎన్నిఎన్నో ప్రత్యేకలు గల ప్రఖ్యాత పర్యాటక కేంద్రం అదే మన హార్సలీహిల్స్. ఇప్పటి వరకు చిత్తురు జిల్లా లో ఉన్న హార్సలీహిల్స్ కొత్త జిల్లా ఏర్పాటుతో అన్న మయ్య జిల్లాలో కలిసింది. టూరిజానికి మంచి ఆదాయాన్ని ఇచ్చే మణిహారం హార్సలీహిల్స్. బి.కొత్తకోట మండలంలో ఉన్న హార్సలీహిల్స్ పూర్వపు పేరు ఏనుగు మల్లమ్మ కొండ. కొండపై ఏనుగు మల్లమ్మ ఆలయం నేటికి ప్రసిద్ధి. అయితే1858లో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం లో కడప కలెక్టర్ గా ఉన్న సర్ హార్సలీ తరచూ ఈ కొండకు వచ్చే వారని, ఇక్కడి వాతావరణం నచ్చడంతో ఆయన అప్పటిలోనే వేసవి విడిది కేంద్రం గా చేసుకుని అతిథిగృహాలను నిర్మించారు. 1859లో ఆ అతిథి గ్రహాలు సమీపంలో ఆయన నాటిన నీలగిరి మొక్క నేడు మహా వృక్షంగా పర్యాటక లను ఆకట్టుకుంటున్నది. దీనికి భారత ప్రభుత్వం1995లోనే మహా వృక్షాపురస్కారం అందించింది. హార్సలీకి 1864 మే నెల31న కుమారుడు జన్మించాడు. అదే రోజే మృతి చెందాడు జూనియర్ హార్సలీ సమాధి హిల్స్ పై ఉంది. అప్పటి కడప జిల్లా కలెక్టర్ హార్సలీ వలన ఈ కొండ బయటి ప్రపంచానికి తెలియడంతో నాటి నుంచి ఏనుగు మల్లమ్మ కొండ హార్సలీ హిల్స్ గా పిలవబడుతోంది. హార్సలీహిల్స్ ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేసవి విడిది కేంద్రంగా గుర్తించి1961వ



సంవత్సరం లో రాష్ట్ర గవర్నర్ విడిది కోసం హిల్స్ పై అత్యాధునిక సౌకర్యాలు తో గవర్నర్ బంగ్లా నిర్మించారు. అప్పటి నుంచి పలుమార్లు వేసవికాలంలో రాష్ట్ర గవర్నర్లు ఇక్కడికి వచ్చి విడిది చేసి వెళ్లారు. 2000 సంవత్సరం నుంచి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హార్సలీహిల్స్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. పర్యాటకులు బస చేయడానికి ప్రస్తుతం హార్సలీ హిల్స్ లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రెస్టారెంట్, పంక్షన్ హాలుతో పాటు 60 అతిథి గదులు ఉన్నాయి. ఇంకా రైల్వే,పోలీస్, అటవీశాఖలకు అతిథిగృహాలుఉన్నాయి. వీటికి తోడు ప్రయివేటు అతిథి గృహాలు, రెస్టారెంట్లు, పంక్షన్ హాళ్లు ఉన్నాయి. పర్యాటకులు కు కనువిందు చేసే ప్రకృతి అందాలతో పాటు వీక్షించేందుకుఅటవీ శాఖ ఆధ్వర్యంలో మినీ జూపార్కు, మొసళ్ళ పార్కు, మ్యూజియం, గార్డెన్స్, చిల్డ్రన్స్ పార్కులు ఉన్నాయి. టూరిజం ఆధ్వర్యంలో గార్డెన్స్,చిల్డ్రన్స్ పార్కులు, అడ్వెంచర్ పార్క్,స్విమ్మింగ్ పూల్, మసాజ్ సెంటర్లు, అందమైన ప్రకృతి అందాలను చూసేందుకు వివ్ పాయింట్స్ ఉన్నాయి. పర్యాటకులు మన రాష్ట్రం తోపాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, మహారాష్ట్ర లనుంచి వస్తుంటారు. తరచూ జాతీయ,అంతర్జాతీయ పర్యాటకులు వస్తుంటారు. మదనపల్లె నుంచి హార్సలీ హిల్స్ కు బస్సులు ను ఆర్టీసీ నడుపుతోంది. మదనపల్లె హార్సలీహిల్స్ 29కిలోమీటర్ల కాగా బి.కొత్తకోట నుంచి హార్సలీహిల్స్27కిలోమీటర్ల. హార్సలీహిల్స్ నుంచి బెంగుళూరుకు 160కిలో మీటర్లు, కాగా ,140కిలోమీటర్ల దూరంలో తిరుపతి,127కిలోమీటర్ల దూరంలో కడప ఉన్నాయి. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి హార్సలీహిల్స్ 76కిలో మీటర్ల ఉంది. ఎన్నో ప్రత్యేక తలు ఉన్న హార్సలీహిల్స్ పర్యాటకులు ను ఆకట్టుకుంటోంది. సంవత్సరానికి నాలుగు కోట్లకు పైగా టూరిజానికి ఆదాయాలు తెచ్చిపెడుతున్న ప్రముఖ పర్యాటక కేంద్రం ..హార్సలీహిల్స్ అన్నమయ్య జిల్లాలోకి రావడంతో అన్నమయ్య జిల్లాకు మరింత ప్రాధాన్యం పెరిగిందని చెప్పవచ్చు.



# శీరస్త్రాణం ధరిద్దాం...ప్రాణాలను కాపాడుకుందాం!!

## బాపట్ల డిఎస్పి రామాంజనేయులు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 30 : శీరస్త్రాణం తలకు భారం కాదని, తలకు రక్షణ కల్పించడం తో పాటు మనిషి ప్రాణాలను కాపాడుతుందని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు అన్నారు. సోమవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి రామాంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడంతోపాటు శీరస్త్రాణం ( హెల్మెట్ ) ధరించి వాహనాన్ని నడపడం ద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు ప్రాణాలు కోల్పోకూడదని, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు పట్టణంలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని డిఎస్పి తెలిపారు. ఇప్పటికే జరుగుతున్న చాలా ప్రమాదాలలో వాహనదారులు తలకు గాయాలయి మరణిస్తున్నారని ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఎప్పటికి అనేక చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే శీరస్త్రాణం పై అనేక కళాశాలలో ప్రధాన రహదారులలో ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ సీఐ మహమ్మద్ జాని, రూరల్ సీఐ లు హరికృష్ణ, గంగాధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమానికి 52 అర్జీలు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: ఎమ్మెల్యే బూర్ల



రాయల్ జర్నలిజం (కాకుమాను) ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 52 అర్జీలు అందాయని మండల తహసీల్దార్ బి వెంకట స్వామి తెలిపారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల వద్ద నుండి సమస్యలతో కూడిన వినతి పత్రాలను తీసుకొని వాటిని సత్వర పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నువ్వుల సునీల్ చౌదరి, సంఘం డైరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మామిళ్ళపల్లి రామ్ గోపాల్, రాష్ట్ర తెలుగు యువత రైతు అధ్యక్షులు నక్కల అగస్టీన్, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లమోతు పూర్ణచంద్రరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గడ్డం శ్రీధర్, మండల శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 46 వినతులు

రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 30 : అత్యంత ప్రాధాన్యతతో ఫిర్యాదుదారుల సమస్యలు చట్టపరిధిలో పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులు వారి సమస్యలను స్వయంగా ఎస్పీ కి విన్నవించుకున్నారు. సమస్యలు క్షుణంగా విని, అర్జీలను పరిశీలించిన ఎస్పీ సంబందిత పోలీస్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కరించి భాదితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. వివిధ సమస్యల పరిష్కారం కొరకు పోలీస్ స్టేషన్లు లేదా కార్యాలయాలకు





వచ్చే పిర్యాదుదారులతో పోలీసు అధికారులు మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ రోజు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో మొత్తం 46 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలు విన్నవించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, సిఐ యు.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక దందాను అరికట్టాలని ఎంఆర్ఓకి వినతి - బిజెపి



రాయల్ జర్నలిజం,రామాపురం, సెప్టెంబర్ 30:-భారతీయ జనతా పార్టీ రామాపురం మండల శాఖ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారి కి ఇసుక దందాపై సోమవారం నాడు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రామాపురం మండల కన్వీనర్ గంప సుబ్బరాయుడు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అక్రమంగా ఇసుక తరలింపు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ తరలింపును చట్టబద్దంగా అరికట్టాలని చెప్పుతున్నా యదావిధిగా ఇసుక దోపిడి దారులు దందా కొనసాగిస్తున్నారు అని అన్నారు. మండలంలో అనేక కేంద్రాలలో అక్రమ దంపులు పెట్టి అమ్ముతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఎంఆర్ఓ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఇసుక డాంపులు ఉన్నాయి అన్నారు. అధికారులు మొద్దునిద్ర వీడి ఇసుక రాకాశులపై చర్యలు తీసుకోవాలని బిజెపి తరపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవపట్ల శివ, చంద్రశేఖర్, తిరుపతి గణేష్, నాగేంద్ర, రాంప్రసాద్, బాలు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జాగా కనపడితే హోమ్ పట్



సిద్దవటం. రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 30: సిద్ధవటం మండలం శాఖరాజు పల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 425/1 ప్రభుత్వ స్థలం,10 సెంట్లు స్థలాన్ని అన్యాక్రాంతం చేయడానికి కొంతమంది ప్రభుత్వ స్థలంలో స్తంభాలు నాటడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మాధవరం ప్రభుత్వ వైద్యశాల వెనుక భాగమున ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి ఆ ప్రాంతంలో జెసిబి యంత్రంతో స్థలాన్ని గోతులు తీయడానికి విశ్వ ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. కొంతమంది ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు వాహనంలో ఆ ప్రాంతంలో స్థలాన్ని అన్యాక్రాంతం చేయడానికి స్తంభాలు దింపారు. ప్రభుత్వ సెలవు దినాలలో మరియు ఆదివారంలో ఎంచుకొని భూ బకాసురులు ఈ ప్రయత్నాలు చేసినట్లు కొంతమంది ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ జాగా కనబడితే హోమ్ పట్ అంటూ ప్రభుత్వ స్థలమేగా అన్యాక్రాంతం చేస్తే పోలే అనే రీతిలో కొంతమంది పార్టీ కండువాలు మార్చి భూకబ్జాలు చేస్తున్నట్లు వదంతులు వస్తున్నాయి. వీఆర్వో ప్రభాకర్ రెడ్డిని వివరణ కోరగా సర్వేనెంబర్ 425/1 ప్రభుత్వ స్థలం 10 సెంట్లు భూకబ్జాకు పాల్పడుతున్నట్లు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వగా హుటాహుటిగా ఆ ప్రదేశానికి చేరుకొని పరిశీలించా మన్నారు. ఓ వాహనంలో స్తంభాలు దింపి వెళ్లిపోయారన్నారు. ఈ విషయాన్ని మండల తహసిల్దారుకు సమాచారం అందించగా దీనిపై సమగ్ర విచారణ జరిపించి సిద్ధవటం పోలీసులకు కంప్లైంట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం

రాయల్ జర్నలిజం, రామాపురం, సెప్టెంబర్ 30- అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు సాక్షాత్తు నిలువైన తిరుమలలో శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యి కారణంగా అపవిత్రం కావడంతో ఈ తప్పును ఆదిలోనే గుర్తించలేకపోయినందుకు క్షమించు స్వామి అంటూ జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్న విషయం విధితమే. అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు తలపెట్టిన ఈ దీక్షకు రాయచోటి జనసేన నాయకులు తమ సంపూర్ణ సంఘీభావం తెలిపారు. రాయచోటి జన సేన నాయకులు ఆధ్వర్యంలో బండపల్లి టోల్ గేట్ దగ్గర కమ్మరాయుని గుట్ట వెలసిన మహా విష్ణువు స్వామి వారి దేవాలయంలో దీపారాధన చేసి, అనంతరం ఆలయ రుత్వికులు దైవప్రార్థనలు ఇత్యాది పూజ కార్యక్రమాలను ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాయచోటి జనసేన నాయకులు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కలియుగ దైవం పట్ల భక్తి, హైందవ సంస్కృతి సంప్రదాయాల పట్ల చిత్తశుద్ధి లేని వారిని టిటిడి బోర్డు చైర్మన్లుగా నియమించడంతో ఇలాంటి అపసృతులు చోటుచేసుకున్నాయన్నారు. జరిగిన తప్పిదాన్ని ఒప్పుకొని పశ్చాత్తాప



పడకుండా వైసిపి నాయకులు ఎదురుదాడికి దిగడం వారి కుచిత బుద్ధికి నిదర్శనం అన్నారు. సనాతన ధర్మం కోసం తన ప్రాణాన్నైనా అర్పించేందుకు సిద్ధమని చెప్పిన తమ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి బాటలోనే తామందరం పయనిస్తామని రాయచోటి జనసేన నాయకులు పునరుద్ఘాటించారు. పార్టీ ఆదేశాల సందర్భంగా ఈ కార్యక్రమంలో రాయచోటి జనసేన నాయకులు మహ్మద్ పఠాన్ , చిన్నారి జయరాం, బుల్లెట్ విజయ్, రెడ్డి ప్రసాద్ నాయుడు, వెంకటేష్, భరత్, నాగేంద్ర మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# Valmikipuram Mandal Mala Mahanadu New Committee Election

## National Working President Yamala Sudarshanam

Valmikipuram, September 30:SC National Working President of Malamahanadu Yamala Sudarshanam said that the judgment given in the matter of classification is invalid and all Malas should fight with unity in this matter. A huge rally and meeting was held in Valmikipuram under the aegis of Mala Mahanadu Sangam. At the local old bus stand, Dr. B.R. Ambedkar's statue was garlanded with flowers and chanted slogans. Later they marched through the streets of the town chanting slogans of Jai Mala Mahanadu. In a meeting organized on this occasion, Yamala Sudarshanam said that he condemns the verdicts against Malas. He said that there is a need for all Dalit communities to unite and fight to achieve their rights.“He said that if all the Malas are united, the way to get their rights from the government will be easy. Later, Mala Mahanadu elected new executive committee members. “Valmikipuram Mandal Committee: “Peeleru Constituency Incharge Gedi Chiranjeevi, Mandal President Gumma di Nagarjuna, Mandal Youth Leader Praveen Kumar, Mandal Working President Guru Satya (Nani), Mandal Vice Presidents Mohan Maddela Cheruvu Palli, Ashok, Gundluru Mahesh, KV Ramana, Mandal General Secretary Manoj Kumar Vithalam, Treasurer G. Srinivasulu Tatiguntapalli, Mandal Representative Vema Naraya na, Mandal Secretary Reddys ekhar, Vemanna, Aramadaka Manohar, Gauth am Vithalam, Committee Members: “Srinivasul Kotapalli, Jaya Chandra, Sudhakar, Sivakumar,“Prasad was selected.““Mala Mahanadu Nation al Working President Yamala Sudars han was present at the event. Rayalase ema Convenor Yamala Chandr aiah, Annamaiya District President Sivaiah, Vice Presidents Gunda Manohar, Joint District Vice Presidents Venkataswamy, District Official Mallela Mohan, District Secretaries Sudhakar, Srinivas, Leaders BV Ramana, Gandhipet Raghu, Naresh, Hari, Nagarjuna Praveen, Maddela Ravi, Gedi Chiranjeevi, Sudhakar Martin, Ravi, Ashok, Suri, community leaders of various mandals and youth participated.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# రాజకీయాలకు అతీతంగా రాయచోటి పట్టణ అభివృద్ధికి కలిసి పని చేద్దాం



- పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పూర్తిగా సహకారాలు అందిస్తాం
- అర్హులైన అందరికీ పింఛన్లు, ఇండ్లు మంజూరుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాయచోటి రెవిన్యూ పెంచడానికి మున్సిపల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు
- రాయచోటి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి

రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 30: రాజకీయాలకతీతంగా రాయచోటి పట్టణ అభివృద్ధికి, అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఫయాజ్ భాషా అధ్యక్షతన జరిగిన రాయచోటి పురపాలక కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మంత్రివర్యులు మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఏర్పడి 110 రోజులు అయింది. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం డీఎస్సీ తో పాటు ఇతర స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని..దసరా నుంచి రాష్ట్రంలో పేదలకు మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వబోతున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఉచిత బస్సు సౌకర్యం కూడా మహిళలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వాలు, నాయకులు మారినా ప్రజలకు మంచి చేసే విధంగానే ఉండాలని అదే తమ నినాదం అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాయచోటి పురపాలకలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఇందుకు పురపాలక పాలకపక్షం సహకరించి ముందుకు వెళ్లాలన్నారు. అర్హులైన వృద్ధులకు పెన్షన్లు, పేదలకు ఇల్లు మంజూరు చేస్తామని పురపాలకలో గత పాలనలో వచ్చిన నిధులు ఎక్కడ వెచ్చించారో కూడా తెలియని పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు. వెలుగల్లి నీటి పథకం ద్వారా పట్టణానికి తాగునీరు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను గుర్తించి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. పట్టణంలో రెవెన్యూ స్థలాలను గుర్తించి కాంప్లెక్స్ ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాయచోటి మార్కెట్ యార్డును పునరుద్ధరించడం, అన్ని వర్గాలకు సంబంధించి స్మశాన వాటికల ఏర్పాటు కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే పట్టణంలో కుక్కల సమస్య ఉన్నట్లు దృష్టికి వచ్చిందని దాని పరిష్కారానికి కూడా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాయచోటి పాత టౌను మరియు మిగిలిన చోట్ల పాత విద్యుత్తు ఉన్నాయని వాటిని తొలగించి కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రానున్న ఐదు సంవత్సరాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామని, అందరి సహకారంతో రాయచోటి నియోజకవర్గాన్ని రానున్న ఐదేళ్లలో అభివృద్ధి చేసి తీరుతానని ఆయన పేర్కొన్నారు. అంతకుముందుగా కౌన్సిల్ సమావేశంలో సభ్యులు వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కారం: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 30 : సోమవారం సాయంత్రం రాయచోటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో. రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి పార్టీ కార్యాలయానికి అధిక సంఖ్యలో విచ్చేసిన ప్రజల నుండి ఓపికగా సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఆర్థికకేతర అంశాలకు సంబంధించిన చిన్నచిన్న సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించారు. మిగిలిన వాటికి సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించడం జరిగింది. తమ సమస్యలను సావధానంగా ఆలకించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రివర్యులకు అర్జీదారులు తమ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పార్టీ కార్యాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తాం... స్ప్రింగ్ ఆఫ్ లైఫ్ సొసైటీ




రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 30 : జిల్లా బాపట్ల లోగల బేతని కాలనీలోని యువకులు కొందరు కలిసి కాలనీలోని పెద్దల సహకారం తో "స్ప్రింగ్ ఆఫ్ లైఫ్ సొసైటీ " ని ఏర్పాటు చేసి ఎన్నో సహాయ కార్యక్రమములు నిర్వహిస్తున్నారు. కాలనీ పద్దలతో కలిసి "స్ప్రింగ్ ఆఫ్ లైఫ్ సొసైటీ" కార్యాలయమును ఏర్పాటు చేసి నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా "స్ప్రింగ్ ఆఫ్ లైఫ్ సొసైటీ" అధ్యక్షులు ఆర్. వెస్లీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలన్న లక్ష్యం తోనే "స్ప్రింగ్ ఆఫ్ లైఫ్ సొసైటీ" ని ఏర్పాటు చేశామని, ఇప్పటికే ఇబ్బందులలో ఉండి తమ దృష్టికి వచ్చిన కొందరికి తమ వంతు సహకారం అందించడం జరిగిందని, ఐక్యత ధ్యాయంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రములో లెప్రసీ అసోసియేషన్ పెద్దలు ఎం.నటరాజు, జి. సుందర్ రావు, వి. గాబ్రీలు, ఆర్. సీతారామయ్య, టి. చెంచురామయ్య, స్ప్రింగ్ ఆఫ్ లైఫ్ సొసైటీ కార్య దర్శి ఎన్.రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎం. రవి, డి. ప్రసాద్, కోశాధికారి జి. జీవన్ కుమార్, టి. సుధీర్, టి. ఆనంద్, అడ్వైజర్ బి.కమాన్ కుమార్ లు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనకు బిజెపి నేతలు దూరం



చెన్నూరు, సెప్టెంబర్ ,30, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కడప పర్యటనలో భాగంగా చెన్నూరు పై వెళుతుండగా ఇక్కడ కొంతమంది టిడిపి, బిజెపి, జనసేన, కార్యకర్తలు నాయకులు ఆయనకు సోమవారం ఘన స్వాగతం పలికారు. అయితే బిజెపి లో క్రియాశీలక నాయకులు చెన్నూరులో దూరంగా ఉండడం విశేషం. మంత్రి పర్యటన ఉందన్న ఉద్దేశంతో తామంతా చెన్నూరులో మంత్రి సత్య కుమార్ యాదవును నిలిపి ఆయనకు ఇక్కడ ఉన్న పీహెచ్ సి సిహెచ్ సీ సమస్యలపై వివరించాలని జిల్లా బిజెపి నాయకత్వానికి విన్నవించుకున్నప్పటికీ వారు మంత్రికి సమయాభావం లేదని అక్కడ నిలపడం సాధ్యం కాదని వివరించినట్లు బిజెపి నాయకులు కొందరు తెలిపారు. అయితే మండల క్రియాశీలక సభ్యుల మైన తామంతా లేకుండానే కొంతమంది ఆయనను చెన్నూరులో ఆపడం జరిగిందన్నారు. అయితే జిల్లా బిజెపి అధిష్టాన నాయకులు ఈ విధంగా చేయడం పట్ల మండల బిజెపి నాయకులు ఒకంత అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న తమకు తెలియకుండానే ఇలా చేయడం ఏంటని వారు జిల్లా బిజెపి నాయకుల తీరుపై మండిపడుతున్నారు. ఇదేనా మండల బిజెపి నాయకులకు కార్యకర్తలకు జిల్లా నాయకత్వం ఇచ్చే గౌరవం, ఇలాగైతే ఎలా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి మండల సమస్యలే కాకుండా, నాయకుల కార్యకర్తల సమస్యలు తెలిపేందుకు అవకాశం కూడా లేకుండా పోయిందని వారు ఒకంత అసహనం వ్యక్తం చేశారు. ఏదేమైనప్పటికీ కడప పర్యటనలో భాగంగా చెన్నూరు బిజెపిలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ఘన స్వాగతం

### గజమాలతో సన్మానించిన బిజెపి నాయకులు

చెన్నూరు ,సెప్టెంబర్ ,30: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రోడ్డు మార్గాన కడపకు వెళుతుండగా చెన్నూరులో బిజెపి, టిడిపి, జనసేన నాయకులు సోమవారం ఆయనకు ఘన స్వాగతం పలికారు. బిజెపి టిడిపి జనసేన నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఆయనను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు ఆయనతో చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సమస్యలపై మాట్లాడడం జరిగింది. అదేవిధంగా చెన్నూరు మండల సమస్యలు, ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. కాగా సామాజిక ఆరోగ్య కేంద్రం పనుల నాణ్యత, అలాగే ఆస్పత్రిలో ఉన్న అరకొర సామాగ్రి, డాక్టర్ల కొరత, సిబ్బంది కొరత పై గతంలోనే బిజెపి మండల అధ్యక్షులు గాడి భాస్కర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగింది. వీటన్నిటి పైన సమీక్షిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కడపకు వస్తున్నారన్న సమాచారంతో బిజెపి ,టిడిపి, జనసేన నాయకులు చెన్నూరులో భారీగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పెక్సీలు ఏర్పాటు చేశారు. పాలగిరి రమణారెడ్డి నేతృత్వంలో భారీగా ప్లెక్సీలు ఏర్పాటు చేయడమే కాకుండా బానాసంచ తో ఆయనకు ఘన స్వాగతం పలికి గజమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పనతల సురేష్, పాలగిరి సుబ్బారెడ్డి, ముకుంద స్వామి, పాలగిరి శివారెడ్డి, శివమణి కంఠ, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పొలాలకు దారి చూపండి

### తహసిల్దార్ కు రైతులు విన్నపం



అమరాపురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 30:మండల పరిధిలో కే.శివరం, పేలుబండ గ్రామాల పరిధిలోని రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారిచూపి న్యాయం చేయాలని అమరాపురం తహసిల్దార్ మారుతి ప్రకాష్ కు సోమవారం వినతి సమర్పించారు . ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కే శివరం గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు గత 60 సంవత్సరాలుగా తమ పొలాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెళ్లి, దాదాపు 160 ఎకరాల్లో పంటలు సాగు చేసుకునే వాళ్లమన్నారు. అయితే గత ఆరు సంవత్సరాలుగా కే.శివరం గ్రామానికి చెందిన కరియన్న,గంగన్నలు పొలాలకు దారివదలకుండా అడ్డగించడంతో రైతులు పంటలు సాగు చేయకుండా బీడు భూములుగా మారాయని తహసిల్దార్ వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మల్లికార్జునప్ప, పేలుబండ ప్రసాద్ ,కాంతచారి, పరమేశ్వరప్ప, పుట్టశ్యామప్ప, కెంచప్ప, బసవరాజ్ తదితరులు తోపాటు రైతులు పాల్గొన్నారు. దీనిపై విచారణ చేసి రైతులకు దారి చూపడానికి పరిశీలన చేసి దారి చూపడానికి కృషి చేస్తామని తహసిల్దార్ రైతులకు తెలిపారు.

## యువకుడు సూర్యనారాయణ మృతి పై అనుమానాలు?

బి .కొత్తకోట సెప్టెంబర్ 30 రాయల్ జర్నలిజం : ప్రేమ విషయంలో పెద్దలు మధ్య జరిగిన ఘర్షణతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన పలు అనుమానాలకు తావిస్తోంది. వివరాలలోకి వెళితే బి. కొత్తకోట మండలం అయ్యప్ప గారి పల్లె పంచాయతీ గుట్టమీద హరిజనవాడ కు చెందిన వెంకటరమణ తన కుమారుడు సూర్యనారాయణ (25) గత కొంతకాలంగా అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. వీరి ప్రేమ విషయం యువతి తల్లిదండ్రులకు తెలియడంతో ఇరు కుటుంబాల మధ్య ఈ నెల 27వ తేదీన గొడవలు జరిగాయి. వీరు ఇరువురి కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణ లో యువతి కుటుంబ సభ్యులకు చెందిన అమర నారాయణ, జయరాం లు సూర్యనారాయణ తోబాటు అతని తండ్రిని సైతం తీవ్రంగా కొట్టి గాయపరిచారు. ఈ కోవలో సోమవారం సాయంత్రం ఏడున్నర గంటలకు యువకుడు సూర్యనారాయణ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు బి. కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సూర్యనారాయణ ప్రత్యర్థులు కొట్టిన దెబ్బలకు తాళలేక చనిపోయాడా లేదా ఏదైనా విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడా పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. సూర్యనారాయణ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బి. కొత్తకోట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.

## స్వర్ణాంధ్ర @2047 మండల స్థాయి సమావేశం



అమరాపురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 30: మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో భాస్కర్ అధ్యక్షతన స్వర్ణాంధ్రఏ2047 విజన్ అనేది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం సాధ్యరించాల్సిన దాని గురించి రూపొందించబడిన ప్రతిష్టాత్మకమైన దార్శిక పత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ఈరన్న హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వ్యూహాత్మక దృష్టి సాదించాల్సిన రంగాలపై అవగాహన కల్పించారు. విద్యా మరియు నైపుణ్యం ఆరోగ్య సామాజిక సంక్షేమం మౌలిక సదుపాయాలు కనెక్టివిటీ సుస్థిరత వాతావరణ సమతుల్యత ఆర్థిక అభివృద్ధి పర్యాటక సంప్రదాయ వైద్యం వంటి యుహాత్మక రంగాలను దృష్టికి సారించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు మరియు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సీఐ కె. రమేష్




రామసముద్రం. సెప్టెంబర్ 30 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సోమవారం మదనపల్లి సీఐ కె రమేష్ తనిఖీ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఎవ్వారైనా అసాంఘిక కార్యాక్రమాలకు పాల్పడినా, ప్రోత్సహించిన ఉపేక్సించేది లేదని సీఐ హెచ్చరించారు. మండల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడేందుకు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. జనజీవానికి ఆటంకాలు లేకుండా చూసేందుకు పోలీస్ సిబ్బంది. అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలం సరిహద్దులోని చెక్ పోస్ట్ వద్ద నిఘాను పెంచాలని ఎస్సై వెంకటసుబ్బయ్య కు సూచించారు. కొత్త వ్యక్తుల రాకపోకలపై ప్రత్యేక ద్రుష్టి ఉంచి. ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ లపై ఉందన్నారు. ఎస్సై మాట్లాడుతూ గొడవలకు తావులేకుండా ప్రతి రోజు మండలంలోని గ్రామానికి వెల్లి నిఘా ఉంచుతామన్నారు. అల్లరి మూఖలు పై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. మండలంలో ఎవ్వారైన గొడవలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈతనిఖీల్లో డి ఎస్పీ తో పాటు ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డి పి ఓ మిద్దింటి ధనలక్ష్మి, వినతిపత్రం సమర్పిస్తున్న జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీ నివాస్



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 30: అన్నమయ్య జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అభివృద్ధి అధికారి వారికివిషయంః ఏపీ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 2024 అక్టోబర్ 3న గ్రామ సభ నిర్వహించాలని అభ్యర్థనగౌరవనీయులు మేడమ్ అన్నమయ్య జిల్లా జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ అను నేను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ఈ అభ్యర్థనను సమర్పిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం అక్టోబర్ మూడో తేదీన తప్పనిసరిగా గ్రామపంచాయతీల నందు గ్రామసభల నిర్వహించవలెనని చట్టం ఉన్నది కావున చట్టం ప్రకారం, 2024 అక్టోబర్ 3వ తేదీన మన జిల్లాలోనీ అన్ని గ్రామాలలో గ్రామ సభల నిర్వహించడం అత్యవసరం అని మీ దృష్టికి తీసుకువచ్చాను. ఈ సభల ద్వారా గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు మరియు ఇతర అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన గ్రామసభల తీర్మానంలో ప్రజల ద్వారా ఆమోదించి గ్రామాల అభివృద్ధి చేయమని విన్నవించుకుంటున్నాను. పైన పేర్కొన్న ఆదేశాలకు అనుగుణంగా, ఈ క్రింది చర్యలను చేపట్టమని నేను మిమ్మల్ని అధికారికంగా అభ్యర్థిస్తున్నాను. 1.తక్షణ నోటిఫికేషన్ జారీః- మండలంలోని ప్రతి సంబంధిత వ్యక్తికి గ్రామసభల గురించి అన్ని ప్రచార మార్గాల ద్వారా గ్రామసభల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించామని అధికారిక నోటిఫికేషన్ జారీ చేయండి. 2.ప్రజా అవగాహన ప్రచారంః గ్రామసభల సమావేశానికి ముందు, బలమైన ప్రజా అవగాహన ప్రచారం నిర్వహించడం చాలా అవసరం. ఈ ప్రచారం యొక్క ఉద్దేశ్యం గ్రామసభల యొక్క ప్రాముఖ్యత, చర్చించాల్సిన ఎజెండా మరియు వారి చురుకైన భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యత గురించి మండల నివాసితులకు అవగాహన కల్పించడం మరియు తెలియజేయడం. 3.లాజిస్టికల్ ఏర్పాట్లుః- తగిన వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ మరియు ఇతర సంబంధిత సౌకర్యాల ఏర్పాటుతో సహా పరిమితం కాకుండా, గ్రామ సభల సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని రవాణా ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోండి. 4.పారదర్శకత మరియు జవాబుదారీతనం:- గ్రామసభల కార్యకలాపాలను పూర్తి పారదర్శకతతో డాక్యుమెంట్ చేయాలని, సుపరిపాలన నిబంధనల ప్రకారం ఫలితాల నివేదికను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచాలని అభ్యర్తిస్తున్నాను. గ్రామ సభల తీర్మానం గురించి:-

**గ్రామ సభల తీర్మానాన్ని దిన పత్రికలలో ప్రచురించమని ఆదేశాలివ్వండి**

దయచేసి విజయవంతమైన మరియు ప్రభావవంతమైన గ్రామ సభలను సులభతరం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టేలా చూడండి. ఈ విషయంలో మీ యొక్క చర్యల కోసం అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# సిన్వార్ జాడ తెలిసినా.. బందీల కోసం వదిలేసిన ఇజ్రాయెల్..?

హమాస్ అధినేత యాహ్యా సిన్వార్ జాడ తెలిసినా.. ఇజ్రాయెల్ అతడిని ఓ కారణంతో మట్టుబెట్టకుండా వదిలేసినట్లు తెలుస్తోంది. ఈవిషయాన్ని ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్12 న్యూస్ కథనంలో పేర్కొంది. ఇటీవల ఐడీఎఫ్ బలగాలకు సిన్వార్ కదలికలపై బలమైన ఇంటెలిజెన్స్ టిప్ లభించిందట. అక్కడే పలువురు బందీలు కూడా ఉన్నట్లు తెలిసింది. దీంతో ఆ అవకాశాన్ని వినియోగించుకొని అతడిని మట్టుబెడితే.. అది బందీల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతుందని నిపుణులు భావించారు. ప్రస్తుతం సిన్వార్ తన చుట్టూ బందీలను కవచాలుగా వాడుకొంటున్నారని ఎన్12 కథనంలో వెల్లడించింది. మరోవైపు హెజ్‌బొల్లా అధినేత నస్రల్లాపై దాడి జరిగిన విషయం తెలుసుకొన్న సిన్వార్ శనివారం గాజాలో మరో సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లినట్లు సౌదీ అరేబియాకు చెందిన అల్ అరేబియా పత్రిక శనివారం పేర్కొంది.

**ఆ క్వశ్చన్ మార్క్ ఎందుకు..?**

మరోవైపు గత వారం హమాస్ అధినేత సిన్వార్ మరణించినట్లు తీవ్రస్థాయిలో ప్రచారం జరిగింది. దీనిని ఐడీఎఫ్ బలగాలు ధ్రువీకరించలేదు. ఆదివారం ఇజ్రాయెల్ సైనిక దళాలు ఓ కీలక సమావేశం నిర్వహించాయి. దీనిలో ఇప్పటివరకు మట్టుబెట్టిన, మిగిలిన మిలిటెంట్ సంస్థల కీలక నాయకుల ఫొటోలను వెనక స్క్రీన్‌లో ప్రదర్శించాయి. కానీ, సిన్వార్ చిత్రంపై మాత్రం క్వశ్చన్ మార్కును ఉంచాయి. ఈనేపథ్యంలో అతడు సజీవంగా ఉన్నాడా..? అన్న అంశంపై ఐడీఎఫ్‌కే స్పష్టత లేనట్లు తెలుస్తోంది.

# సెలవుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు, గాడి తప్పుతున్న పాఠశాల విద్యా వ్యవస్థ



హైదరాబాద్ : నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో కొంతమంది పాఠాలు చెప్పడం మానేసి బిట్ కాయిన్ల వ్యాపారంలో మునిగి తేలుతున్నారు. ఈ వ్యవహారంలో జరిగిన అక్రమాలతో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు వందమందికి పైగానే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఈ వ్యవహారంతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది.కొన్ని నెలలుగా జిల్లాలో బిట్ కాయిన్ వ్యవహారం జోరుగా సాగింది. ఏ సారు నోట విన్న అదే మాట వినిపించింది. పాఠశాలలకు రాకుండా కొందరు ఉపాధ్యాయులు సెలవులు పెట్టుకోగా మరికొందరు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే పాఠశాలలకు రావడం లేదు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు స్పందించడం లేదు.

**గాడి తప్పిన విద్యావ్యవస్థ...**

నిర్మల్ జిల్లాలో విద్యావ్యవస్థ పూర్తిగా గాడి తప్పింది. అసలే ఉపాధ్యాయుల కొరతతో అస్తవ్యస్తంగా తయారైన విద్యా వ్యవస్థ బిట్ కాయిన్ దెబ్బరు మరింత చతికిల పడిపోయింది. గొలుసుకట్టు వ్యవహారంతో సంబంధం కలిగి ఉన్న ఐదుగురు ఉపాధ్యాయులను పోలీసులు అరెస్టు చేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇదే వ్యవహారంతో సంబంధం ఉన్న మిగతా ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు అవుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది. . ఈ వ్యవహారం అంతా అధికారుల కనుసన్నల్లోనే జరిగిందనే అనుమానం తలెత్తుతుంది.

**బాధితులు బయటకు రావాలి...**

బాధితులు బయటకు వస్తే తప్ప ఈ బిట్ కాయిన్ వ్యవహారంలో పెట్టుబడులు పెట్టించడంలో ముందున్న వారి పూర్తి వివరాలు బయటకు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. బాధితులు తమకు ఫిర్యాదు చేయాలని మీ డబ్బులు మీకు వచ్చే విధంగా చూస్తామని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రకటించినప్పటికీ బాధితులు బయటికి రావడానికి జంకుతున్నారు. పెట్టబడులు పెట్టించిన వారు కొందరు మీ డబ్బులను తిరిగి తామే చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఈ పరిస్థితి ఏర్పడుతుందని తెలుస్తోంది. మాయ మాటలు నమ్మి మోసపోయిన బాధితులు మరోసారి నక్కజిత్తుల హటలు నమ్మి బలి కావద్దని పోలీసులు సూచిస్తున్నారు. నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేస్తేనే న్యాయం జరుగుతుందని జిల్లా పోలీసులు హామీ ఇస్తున్నారు. అన్ని శాఖల్లో బిట్ కాయిన్ పెట్టుబడిదారులు..అన్ని శాఖల పరిధిలో పనిచేసే ఉద్యోగులు బిట్ కాయిన్ వ్యవహారంలో పాలుపంచుకున్న వారే. ఉపాధ్యాయులు ముందు వరుసలో ఉండగా పోలీసు,అటవీ, రెవెన్యూ, ఎక్సైజ్, ఇరిగేషన్ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సైతం పెద్ద సంఖ్యలో ఉన్నారు. నిర్మల్ జిల్లాలో బిట్కాయిన్ వ్యవహారం అన్ని శాఖల్లో కాలు మోపింది. విద్యాశాఖ ముందు వరుసలో ఉండగా మిగతా అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు బిట్ కాయిన్ తో అంటకాగిన వారే. బిల్ కాయిన్ గొలుసుకట్టు వ్యవహారంలో పెట్టుబడులు పెట్టని వారిని వింతగా చూసిన పరిస్థితి ఉండేది... కానీ నేడు పెట్టిన వారిని పెట్టనివారు విచిత్రంగా చూసే పరిస్థితి తలెత్తింది. అక్రమ ధనార్జన ఎంతో కాలం నిలవడు అన్న దానికి నిదర్శనం బిట్కాయిన్ గొలుసుకట్టు వ్యవహారం. కాగా పోలీసులు సైతం కేవలం విద్యాశాఖ పైనే దృష్టి సారించారు. కానీ అన్ని శాఖల్లో బిట్కాయిన్ తిమింగలాలు ఉన్నాయని, ఆ దిశగా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

**కీలక కుట్రదారు గుర్తింపు: ఎస్పీ జానకి షర్మిల**

యూ బిట్ పథకం వెనుక ఉన్న ప్రధాన కుట్రదారుడిని పోలీసులు గుర్తించారు. భారత దేశం అంతటా పెద్ద సంఖ్యలో ప్రజలను మోసం చేసి ఈ స్కామ్ నిర్వహిం చింది బ్రిజ్ మోహన్ సింగ్ అని పోలీసులు తేల్చారు. ఇతనిపై దేశంలోని వివిధ ప్రాంతాల్లో కేసులు నమోద య్యాయి. ఇతను క్రిప్టో కరెన్సీ ముసుగులో పెద్ద ఎత్తున పెట్టుబడి దారులతో పెట్టుబడులు పెట్టించినట్లు గుర్తిం చారు. ఇటీవల అరెస్టయిన వారు ఎనిమిది నెలలుగా రహస్య సమావేశాలు నిర్వహించేందుకు, నాలుగు వేర్వేరు దేశాలకు వెళ్లారని, దీని పరిధిని విస్తరించడానికి సమావేశాలు నిర్వహించినట్లు విచారణలో తేల్చారు.క్రిప్టో కరెన్సీలో ఆర్థిక లావాదేవీలు నిర్వహించిన ఖాతాలను పోలీసులు స్తంభింప జేశారు. కోట్లాది రూపాయ లతో ఈ వ్యవహారం కొనసాగుతుండగా.. ఈ వ్యవహా రంలో ముడిపడి ఉన్న 11 బ్యాంకు ఖాతాలను స్తంభిం పజేశారు. ఆస్తులను గుర్తించే ప్రక్రియలో పోలీసులు –నిమగ్నమయ్యారు. యూ బిట్, క్రిప్టో కరెన్సీ బాధితులు ముందుకొచ్చి స్టేట్మెంట్ను అందించాలని పోలీసులు సూచిస్తున్నారు. ఫిర్యాదు చేస్తే కేసు దర్యాప్తును వేగ వంతం చేసి బాధితులకు అండగా ఉంటామన్నారు. బాధితులు కోల్పోయిన పెట్టుబడులు తిరిగిచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. దర్యాప్తు అధికారి, ఏఎస్పీ అవి నాశ్, సహాధికారులు గోపీనాథ్, ఎస్సైలు లింబాద్రి, దేవేందర్, రవి, సాయికృష్ణ, గౌష్లను ఎస్పీ జానకి షర్మిల ప్రశంసించారు.

# ఈడీ కస్టడీలో సాహితీ ఇన్‌ఫ్రా ఎండీ లక్ష్మీనారాయణ




న్యూఢిల్లీ : రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో వేలాది మందిని మోసం చేసిన సాహితీ ఇన్‌ఫ్రా ఎండీ లక్ష్మీనారాయణ ను ఈడీ అధికారులు ఈ రోజు (సోమవారం) అదుపులోకి తీసుకున్నారు. రూ.1500 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసిన సాహితీ ఇన్ ఫ్రా ఎండీపై గతంలో కేసు నమోదుచేసిన హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సంస్థ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి, ఆస్తులను అటాచ్ చేసినట్లు సీసీఎస్ పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే ఈ సంస్థపై 50కి పైగా కేసులు నమోదు కాగా.. దాదాపు 3 వేల మంది వరకు బాధితులు ఉన్నారు. ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో హైదరాబాద్‌లో వీరి నుంచి కోట్ల రూపాయల వసూళ్లు జరిపినట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా.. బాధితుల ఫిర్యాదుతో హైదరాబాద్ సీసీఎస్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు నేపథ్యంలో రూ.200 కోట్ల సాహితీ ఇన్‌ఫ్రా ఆస్తులను అటాచ్ చేసినట్లు సీసీఎస్ పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే కోట్లలో మోసం జరగడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ( కూడా రంగంలోకి దిగి విచారణ ప్రారంభించింది. కేసు దర్యాప్తులో భాగంగా తాజాగా లక్ష్మీనారాయణను అరెస్ట్ చేసిన ఈడీ.. ఆయనను తమ కార్యాలయానికి తీసుకొచ్చి విచారిస్తోంది. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టనుంది.

# 'కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా ఉంచండి'.. సుప్రీం కోర్టు సెన్సేషనల్ కామెంట్స్



న్యూఢిల్లీ : తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం కల్తీ వివాదంపై రాజ్యసభ మాజీ సభ్యుడు, కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తుండగా.. సుబ్రహ్మణ్యస్వామి తరపున సీనియర్ న్యాయవాది రాజశేఖర్ రావు వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక ప్రశ్నలను సంధించింది. కల్తీ జరిగినట్టు తేలిన నెయ్యి ట్యాంకర్‌ను అనుమతించలేదని టీటీడీ చెబుతోందని, కానీ ఏపీ సీఎం చేసిన ప్రకటన దీనికి భిన్నంగా ఉండడం ఏంటని ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా సీఎం ఎలా ప్రకటన చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాగే విచారణ కోసం సిట్‌ని ఏర్పాటు చేసిన తరువాత కూడా సీఎం మీడియా ముందు ప్రకటనలు ఎందుకు చేశారని నిలదీసింది. "ప్రాథమిక స్థాయిలో నాణ్యత పరీక్షలు పాస్ కాకపోతే ట్యాంకర్ లోపలికి అనుమతించబోమని టీటీడీ చెబుతోంది. అయితే కల్తీ జరిగిందని చెబుతున్న శాంపిల్లను ఎక్కడ నుంచి సేకరించారు..? తిరస్కరించిన ట్యాంకర్ నుంచి సేకరించారా..? నెయ్యి కల్తీ జరిగినట్టైనా ఆధారాలు చూపించండి. అసలు కల్తీ జరిగిన నెయ్యిని లడ్డూ తయారీకి ఉపయోగించినట్టు ఎలా తెలిసింది? నెయ్యిని ల్యాబ్‌కి ఎప్పుడు టెస్ట్‌లకు పంపారు? అన్నింటికంటే ముఖ్యంగా తయారైన లడ్డూలను టెస్టింగ్‌కి పంపారా..? లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారించారా..?" అని సూటిగా ప్రశ్నించింది. అంతేకాకుండా ఈ కేసులో రాజకీయ జోక్యం పై కూడా అత్యున్నత ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కనీసం దేవుడిని అయినా రాజకీయాల నుంచి దూరం పెట్టాలని సూచించింది. అనంతరం సిట్ దర్యాప్తుపై కూడా న్యాయమూర్తులు కీలక వ్యాఖ్యలు చేశారు.

# కేబినెట్‌లో మాజీ ప్రత్యర్థికి చోటిచ్చిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు



జెరూసలెం: హెజ్‌బొల్లాతో యుద్ధం తీవ్రస్థాయిలో ఉన్న సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు(%దీవఅయిఎఱఅ చీమ్ఖిఅఖుష్ట్రబ%) ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్‌లో తన మాజీ ప్రత్యర్థి గిడియాన్ సార్(%+ఱఅవశీఅ ఘ్ఖుతీ%)కు చోటిచ్చారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని విస్తరిస్తూ ఆయనను మంత్రివర్గంలో చేర్చుకున్నారు. ఎలాంటి పోర్ట్‌ఫోలియో లేకపోయినా గిడియాన్‌ను సెక్యూరిటీ కేబినెట్‌లో కొనసాగేలా నెతన్యాహుతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశ హితం కోసమే ప్రత్యర్థులైన తాము తమ విభేదాలను పక్కన పెట్టినట్లు వారు పేర్కొన్నారు. అయితే హమాస్ హెజ్‌బొల్లా యుద్ధంలో ఈ సెక్యూరిటీ కేబినెట్ కీలక పాత్ర పోషిస్తుంది. నెతన్యాహుకు మరో ప్రత్యర్థి అయిన రక్షణ మంత్రి యోవ్ గాలంట్‌ను సైతం ఇందులో భర్తీ చేయాలని గిడియాన్ కోరారు. కాగా దీనిపై ప్రధాని ఇంకా ఓ నిర్ణయం తీసుకోలేదు. గతంలో నెతన్యాహుకు చెందిన లికుడ్ పార్టీలో గిడియాన్ కీలక పదవుల్లో పని చేశారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడం, ప్రధాని వాటిని సమర్థించడంతో.. కోపంతో నాలుగేళ్లక్రితం పార్టీని విడిచిపెట్టారు. అనంతరం ఆయన ఓ పార్టీని స్థాపించి, ప్రజల మద్దతు కూడగట్టుకున్నారు. నెతన్యాహు, గాడియాన్ ప్రత్యర్థులే అయినా.. వీరిరువురూ పాలస్తీనా రాజ్య స్థాపనను తీవ్రంగా వ్యతిరేకిస్తారు. అంతేకాకుండా ఇజ్రాయెల్ శత్రువులను ఎలాగైనా అంతం చేయాలనే భావజాలంతో ఉంటారు. ఇటీవల గిడియాన్ మాట్లాడుతూ హమాస్‌ను పూర్తిగా నాశనం చేసేవరకు ఇజ్రాయెల్ పోరాటం ఆపకూడదన్నారు. హెజ్‌బొల్లాకు మద్దతిస్తున్న ఇరాన్ పైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం హెజ్‌బొల్లాతో యుద్ధం జరుగుతున్న సమయంలో అనేక కీలక రాజకీయ ప్రక్రియలు చేపట్టడం, సైన్యంలోకి అల్ట్రా–ఆర్థోడాక్స్ వ్యక్తులను తీసుకోవడం, బడ్జెట్‌ను రూపొందించడం వంటి విషయాల్లో గిడియాన్ నెతన్యాహుకు సహాయం చేస్తారని అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. యుద్ధం నేపథ్యంలో పలు విపక్ష పార్టీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపడుతుండటంతో పార్టీని బలోపేతం చేసుకోవడానికి ప్రధాని ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ ఒప్పందంలో భాగంగా 120 సీట్లున్న పార్లమెంట్‌లో నెతన్యాహు మెజారిటీ కూటమిని 68 సీట్లకు విస్తరించారు. దీంతో ఎప్పటికైనా ప్రధాని కావాలని ఎదురుచూస్తున్న గిడియాన్‌కు తన రాజకీయ జీవితాన్ని పునరుద్ధరించుకునే అవకాశాన్ని కల్పించినట్లైంది.

# లెబనాన్‌కు ఇజ్రాయెల్ జెట్లు తూట్లు.. నాసా ఉపగ్రహ చిత్రాల్లో వెల్లడి



న్యూఢిల్లీ : లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో జరుగుతున్నాయి. తాజాగా నాసా ఉపగ్రహాలు ఇక్కడి దాడులు జరిగిన ప్రాంతాన్ని గుర్తించాయి. దాదాపు లెబనాన్ మొత్తం నిత్యం భారీస్థాయిలో వైమానిక దాడులతో ఇప్పటికే లక్షల మంది ఇళ్లను విడిచివెళ్లిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. హెజ్‌బొల్లాపై బాంబింగ్ మొదలుపెట్టిన దాదాపు వారం తర్వాత ఆ సంస్థ అధినేత నస్రల్లాను ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ తాము లెక్క సమం చేస్తున్నట్లు చెప్పారు. భూమిపై ఉష్ణాన్ని గుర్తించే నాసాకు చెందిన విజిబుల్ ఇన్ఫ్రారెడ్ ఇమేజింగ్ రేడియోమీటర్ సూట్ (వీఐఐఆర్ఎస్)లో లెబనాన్ మొత్తం దాడులు జరుపుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా దక్షిణ ప్రాంతంలో ఎక్కువగా వైమానిక, శతఘ్ని దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఎక్కువగా హెజ్‌బొల్లాకు పట్టున్న ప్రదేశం. ఆ సంస్థ మాత్రం ఇజ్రాయెల్‌పై స్వల్పశ్రేణిలో మాత్రమే దాడి చేయగలుగుతోందని అర్థమవుతోంది. గత వారాంతంలో బీరుట్‌పై బాంబింగ్‌తో దాదాపు 20 మందికిపైగా హెజ్‌బొల్లా కమాండర్లను ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. ఇక సిరియా సరిహద్దుల నుంచి ఎటువంటి ఆయుధాలు హెజ్‌బొల్లాకు అందకుండా చేసేందుకు కొన్ని ప్రాంతాలపై దాడులు చేస్తోంది. దక్షిణ లెబనాన్‌లోని కొన్ని ఆయుధ తయారీ కర్మాగారాలను కూడా తాము లక్ష్యంగా చేసుకొన్నట్లు ఐడీఎఫ్ ఎక్స్‌లో వెల్లడించింది. ఇక ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ది స్టడీ ఆఫ్ వార్ కూడా తమ ఇజ్రాయెల్ వైమానిక దాడుల తీవ్రతను తెలియజేసే జాబితాను తయారుచేస్తోంది. ఇప్పటి వరకు దాదాపు 1000 మందికి పైగా ఇక్కడ ప్రాణాలు కోల్పోయినట్లు లెక్కలు చెబుతున్నాయి.

**కేవలం 12 రోజుల వ్యవధిలోనే..**

ఇజ్రాయెల్ గాజా పైనుంచి లెబనాన్‌పై దృష్టిపెట్టిన కేవలం 12 రోజుల్లోనే హెజ్‌బొల్లా అధినేత సహా దాదాపు మొత్తం కమాండ్ వ్యవస్థను తుడిచిపెట్టింది.

సెప్టెంబర్ 17న పేజర్ల పేలుళ్లతో దాదాపు 4000 మందిని గాయపర్చింది. వీరిలో చాలామంది హెజ్‌బొల్లా ఆపరేటివ్‌లనే ప్రచారం ఉంది. చిన్నారి సహా 13 మంది ప్రాణాలు కోల్పోయారు.

సెప్టెంబర్ 18న వాకీటాకీలు, ఇతర కమ్యూనికేషన్ పరికరాలను పేల్చి మరో 14 మందిని హతమార్చింది. దాదాపు 450 మందిని గాయపర్చింది.

సెప్టెంబర్ 19న దక్షిణ లెబనాన్‌లో వందల రాకెట్ లాంచర్లను ధ్వంసం చేసినట్లు ప్రకటించింది.

సెప్టెంబర్ 20న బీరుట్ శివార్లలో ఓ ఇంటిపై దాడి చేసి హెజ్‌బొల్లా కీలక కమాండర్ ఇబ్రహీం అకిల్ సహా 15 మంది హెజ్‌బొల్లా సభ్యులను అంతం చేసింది.

సెప్టెంబర్ 21న 400 హెజ్‌బొల్లా టార్గెట్లను లక్ష్యంగా చేసుకొన్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది.

సెప్టెంబర్ 22న ఇజ్రయెల్ మరోసారి 290 హెజ్‌బొల్లా టార్గెట్లను ధ్వంసం చేసినట్లు ప్రకటించింది.

సెప్టెంబర్ 23న ఒక్క రోజే దాదాపు 1600 లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడి చేసింది. 492 మంది చనిపోయారు. ఈ మొత్తం యుద్ధంలో అత్యంత భయంకరమైన రోజుగా ఇది నిలిచింది. 1975–90 అంతర్యుద్ధం తర్వాత అతిభారీ దాడులు ఇవే. కీలక హెజ్‌బొల్లా కమాండర్లు కూడా దీనిలో అంతమైపోయారు.

సెప్టెంబర్ 24న జరిగిన దాడిలో హెజ్‌బొల్లా మిసైల్ డివిజన్ కమాండర్ ఇబ్రహీం కొబైస్సీ హతమయ్యాడు. అదే సమయంలో పలువురు ప్రాణాలు కోల్పోయారు.

సెప్టెంబర్ 25న ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా లాంగ్‌రేంజ్ క్షిపణిని ప్రయోగించింది. అనంతరం ఇజ్రాయెల్ జరిపిన వాయుసేన దాడుల్లో 72 మంది చనిపోయారు.

సెప్టెంబర్ 26న జీ7 ప్రతిపాదించిన కాల్పుల విరమణను ఇజ్రాయెల్ తిరస్కరించింది. అదే రోజున 200 గగనతల దాడులు చేసింది. మరో 92 మంది వీటిల్లో మరణించారు.

సెప్టెంబర్ 27న యూఎన్ జనరల్ అసెంబ్లీలో నెతన్యాహు మాట్లాడుతూ ఇజ్రాయెల్ జోలికి వస్తే ఇరాన్, దాని అనుబంధ సంస్థలను వదిలేదిలేదని తేల్చిచెప్పారు. అదే సమయంలో హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై భారీ దాడి జరిగింది. దాని అధినేత నస్రల్లా ఆచూకీ గల్లంతైంది.

సెప్టెంబర్ 28న ఇజ్రాయెల్ సైన్యం నస్రల్లా మరణించినట్లు ప్రకటించింది. దీంతో హెజ్‌బొల్లాకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

# రాష్ట్ర స్థాయి రెడ్ రన్(మారథాన్) 5కేఎంలో వి.చెన్ననీల,రమ్య జోయ్‌లకు ద్వితీయ,తృతీయ స్థానం



రాయల్ జర్నలిజం (చీరాల) సెప్టెంబర్ 30 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ,వైద్యారోగ్యశాఖలో విభాగమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు ఎయిడ్స్ పై యువతి ,యువకులలో అవగానకొరకు రాష్ట్ర స్థాయి రెడ్ రన్ (మారథాన్) 5కేఎం పోటీలను మంగళవారం (18.9.24)నాడు విజయవాడలోని బీఆర్టీఎస్ రోడ్ లో నిర్వహించడం జరిగింది. ఈ నిర్వహించిన మారథాన్ పోటీలలో రాష్టం లోని 26 జిల్లాల నుంచి ఔస్త్సాహికులు (యువతి మరియు యువకులు) పోల్గొనడం జరిగింది. ఈ మారథాన్ పోటీలలో బాపట్ల జిల్లానుంచి డి.ఎస్ .ఎమ్ సుబ్బరాజు(డిఆర్.ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్,టెక్నాలజీ,బాపట్ల) ఎ.కోటేశ్వరావు(గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్–రేపల్లె),ఎన్ రమ్యాజాయ్ మరియు వి.చెన్ననీల(వైఎ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్–చీరాల) నుంచి పోల్గొనడం జరిగింది. వీరికి డిఆర్.ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్,టెక్నాలజీ,బాపట్ల కి చెందిన ఫిజికల్ డైరెక్టర్ ఫణేంద్ర మార్గదర్శకులుగా వ్యవహరించినారు. ఈ మారథాన్ పోటీలలో బాపట్ల జిల్లా చీరాలలోని వై.ఎ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ కి చెందిన వి.చెన్ననీలకు మహిళా విభాగం లో రాష్ట స్థాయిలో ద్వితీయ స్థాన ఎన్.రమ్య జోయ్ కు తృతీయ స్థానం పొందినారు. వీరిని అభినదిస్తూ వారికి ప్రోసకంగా నగదు బహుమతి పాటు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. త్వరలో వీరివురు జాతీయ కాంపిటీషన్స్ లో పాల్గొంటారని ఏపీ శాక్స్ అధికారులు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి మారథాన్ (5కేఎం) లో ద్వితీయ మరియు తృతీయ స్థానం పొందిన వి.చెన్ననీల,రమ్యజోయ్ లను బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ అయిన .వెంకట మురళి,జాయింట్ కలెక్టర్ ( ప్రఖర్ జైన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎస్ .విజయమ్మ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానిభాష మరియు వైఏ చీరాల ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ నీలకుమారి ఎంఎస్ ఆర్ అకాడమీ కోచ్ వేణు యాజమాన్యం అభినందించడం జరిగింది.

# Congress Chief Kharge's Health Deteriorates Amid Speech In J-K, Says 'Will Stay Alive Till Modi...

Congress President Mallikarjun Kharge experienced a health scare while addressing a public rally in Jasrota, Jammu and Kashmir's Kathua district on Sunday.Kharge, who felt dizzy during his speech, was immediately attended to by a team of doctors, and his condition is now stable, according to party leaders. Kharge was in Jasrota to pay tribute to a head constable who had been killed in an ongoing operation against terrorists in Kathua. Two other police personnel were injured in the incident, while one terrorist was reported dead.As Kharge addressed the gathering, he felt uneasy and had to be assisted into a chair by his colleagues, Congress General Secretary Gulam Ahmed Mir informed news agency PTI. "The Congress president is stable," Mir said, offering reassurance about Kharge's health.Despite his discomfort, Kharge completed his speech, vowing to continue fighting for the restoration of Jammu and Kashmir's statehood. "I am 83 years old, I am not going to die so early. I will stay alive till PM Modi is removed from power. I will listen to you and I will continue to fight for you," Kharge declared during his address.Kharge had flown to Jasrota to rally support for his party's candidates in the upcoming assembly elections. He was also scheduled to address another public event in Ramnagar, located in Udhampur district. However, his participation in the second rally remains uncertain. "Kharge felt dizzy and was taken to a room where doctors were called for a check-up. They will advise whether he can attend the second rally or not," Jammu and Kashmir Congress Vice President Ravindra Sharma told PTI.Congress leader Thakur Balbir Singh provided further insight into the situation, telling news agency ANI, "He felt suffocated due to the extreme heat and still he completed his speech. He will take some rest and then leave for another programme in Ramnagar."Mallikarjun Kharge's Son Priyank Says He Experienced Low Blood PressureKarnataka Minister Priyank Kharge, who is the son of Mallikarjun Kharge, also shared an update on X, saying, "Congress President Sri @kharge felt slightly unwell while addressing a public meeting in Jasrota, Jammu & Kashmir. He has been checked upon by his medical team and apart from slightly low blood pressure, he is doing well.Extremely grateful for everyone's concern.""His resolve, along with people's good wishes, keeps him going strong," he added.The Congress national president has been discharged from a hospital in Kathua, ANI reported.This incident comes after Mallikarjun

Kharge was advised rest and had to skip his Haryana election rallies. He was scheduled to address two election rallies in Ambala city and in Gharaunda of Karnal district on September 23."The Congress president is unable to travel today because he has been advised rest. Both rallies in Haryana (which Kharge was to address) will be addressed by state leaders," a party leader said, as per PTI.

## 'May He Live To See...': Amit Shah Counters Kharge's 'Won't Die Till Modi Is Removed' Jab



New Delhi: Congress president Mallikarjun Kharge's remarks on Prime Minister Narendra Modi at a public meeting in Jammu and Kashmir stirred a huge political row with the BJP calling it "absolutely distasteful and disgraceful".At an election rally in Jammu on Sunday, Kharge was taken ill as he suffered a "syncopal attack" but resumed his speech after a brief pause, saying he won't die before PM Modi is removed from power."I am 83 years old. I am not going to die so early. I will stay alive till PM Modi is removed from power," the Congress leader said. "I wanted to talk.But due to dizziness, I have sat down. Please pardon me."The Congress leader's comment found an angry reaction from the BJP. Union Home Minister Amit Shah said Kharge's remarks reflect "bitter display of spite" the Congress people have for PM Modi. "Yesterday, the Congress President Shri Mallikarjun Kharge Ji has outperformed himself, his leaders and his party in being absolutely distasteful and disgraceful in his speech."In a bitter display of spite, he unnecessarily dragged PM Modi into his personal health matters by saying that he would die only after removing PM Modi from power," Shah wrote on X.He said Kharge's remarks showed the fear the Congress people have for PM Modi and that they are constantly thinking of him."As for the health of Mr. Kharge Ji, Modi Ji prays, I pray and we all pray that he lives a long, healthy life. May he continue to live for many years and may he live to see the creation of a Viksit Bharat by 2047," the minister said.Reacting to Amit Shah's reaction, Congress leader Jairam Ramesh advised the BJP leader to focus on internal challenges in the country. "...Kharge ji will return to election campaigning after he fell slightly ill...The Home Minister should focus on his work and also Manipur," he said.

## Samajwadi Party MLA Says 'BJP Rule Will Come To End As Muslim Population Rising', Sparks Row

Samajwadi Party MLA Mehboob Ali sparked a controversy after he said the BJP rule is about to end as the "Muslim population is increasing"."Your rule will come to an end. The population of Muslims is increasing. We will come to power. The Mughals ruled for 850 years, they could not... those who are burning the country must note that the people have woken up," the former minister said during a public event in Bijnor.Mehboob Ali, an MLA from Amroha in Uttar Pradesh, further added, "They (people) gave a reply in Parliament (polls). And in the coming days, in 2027, you will surely go and we will come." Uttar Pradesh will go to polls in 2027.

**BJP Reacts Strongly To Mehboob Ali's Remarks**

Former BJP National Secretary Sunil Deodhar attacked the SP MLA for making such statements. "Be careful, the Muslim population has increased, now your rule is about to end! This threat is from SP MLA Mehboob Ali in a country of 100 crore Hindus! No leader of the INDIA alliance will deny such a statement because the vote bank will get spoiled," he wrote on X.BJP general secretary in Uttar Pradesh Subrat Pathak said the MLA's remarks raise questions which the Samajwadi Party must answer. "Is this why Samajwadi Party chief Akhilesh Yadav is busy dividing Hindus? So that a particular community's wish is fulfilled?"He added that Akhilesh Yadav must remember that the country has changed. "The Hindus have made Narendra Modi the Prime Minister for the third time and Yogi Adityanath the Chief Minister for two terms," Pathak said.Samajwadi Party's Sunil Sajan said the party does not agree with



Mehboob Ali's remark. "But it is true that inflation has increased, unemployment has increased, BJP's corruption has increased, their lies have increased, their politics of hate has increased... the borders are not secure, states are burning and the Prime Minister is silent. So a large population wants to ensure the BJP's defeat. So the BJP is not here for long," he added.

## Class 7 student raped in Siddipet; victim's family burns down house of accused, torches car

Telangana Rape: Chaos erupted in a village of Siddipet district in Telangana on Sunday as the family and relatives of a minor girl who was allegedly raped by a local man, burned down the house of the accused and torched his car.According to reports, the incident took place in Gavarannapet village in Komuravelly mandal in Siddipet when the accused, a 19-year-old man, allegedly entered the house of the victim, a class 7 student when she was home alone and attempted to sexually assault her. However, the girl screamed for help which alarmed the neighbors who rushed to the spot and thrashed the accused.Later, upon learning about the incident, the girl's family and other villagers marched to the house of the accused and set it on fire, police said, adding that the man's family had fled the village after the incident as they feared an attack by the victim's family.The irate fam-



ily and other villagers staged a massive protest, vandalizing the accused's property, including torching his car, JCB (earth mover), and a two-wheeler.Following information about the incident, a police team, including the Siddipet Police Commissioner, rushed to the scene and pacified the protesters, assuring strict action against the accused man, who has been taken into custody, said an official.Police said the minor girl has been taken to a government-run hospital Siddipet for medical examination, adding that a case has been registered against the accused under the POCSO Act and other relevant laws.

## Iranian man shook hands with Nasrallah, secretly marked him for Israeli tracking

The exhumation of the Hezbollah leader's intact body has led to growing speculation that Nasrallah died from suffocation in severe agony, Channel 12 News reported Sunday evening.According to Saudi Al Hadath news channel, the lack of ventilation in the area allowed gases from Air Force bombings to enter the room, ultimately causing his death by suffocation.Beirut: A man, who originally came from Iran, shook the hand of Hezbollah leader Hassan Nasrallah and managed to smear a substance on him that allowed Israel to track him, according to a media report quoting sources.Due to the fact that the body of the Hezbollah leader was exhumed intact, there are increasing estimates that Nasrallah died as a result of suffocation, in great agony, as reported on Sunday evening by Channel 12 News.It was also reported that as he was in a place without ventilation, the Air Force bombings resulted in gases entering



the room, causing him to suffocate to death, Saudi Al Hadath news channel reported.The Israel Defense Forces (IDF) informed earlier that 20 more terrorists were killed alongside Nasrallah in the attack on Hezbollah's central headquarters in Beirut, Lebanon."In a precise attack by the Israeli Air Force and under the direction of the intelligence wing, fighter jets attacked and killed the leader of the Hezbollah terrorist organi sation Hassan Nasrallah, and the commander of the southern front Ali Karaki, one of the senior commanders who remained in the organisation before the attack," it said."In a precise airstrike carried out by the Israeli Air Force, directed by the Intelligence Directorate, fighter jets struck and eliminated Hassan Nasrallah, the leader of the Hezbollah terrorist organis ation, and Ali Karaki, the Commander of Hezbollah's Southern Front, who was one of the remaining senior commanders in the organisation before the strike."More than 20 other terrorists of varying ranks, who were present at the underground headquarters in Beirut located beneath civilian buildings, and were managing Hezbollah's terrorist operations against the State of Israel, were also eliminated.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా

Dolby ATMOS

# సత్యం సుందరం.. మనోళ్లకు ఎక్కుతోందిగా!



కోలీవుడ్ యాక్టర్స్ కార్తి, అరవింద్ స్వామి నటించిన సత్యం సుందరం మూవీ రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్ 96 ఫేమ్ సీ ప్రేమ్ కుమార్.. దర్శకత్వం వహించిన ఆ మూవీ నిన్న తెలుగులో విడుదల అయింది. 96 సినిమాతో సింపుల్ లవ్ స్టోరీని మనుసులను హత్తుకునేలా చూపించి సినీ ప్రియులను మెప్పించిన ప్రేమ్ కుమార్.. ఆరేళ్ల విరామం తర్వాత ఇప్పుడు భావోద్వేగభరిత చిత్రం సత్యం సుందరంతో మరోసారి అలరించారు.కార్తి, అరవింద్ స్వామి లీడ్ రోల్స్ లో నటించడం.. హీరో సూర్య, జ్యోతిక దంపతులు ప్రొడ్యూస్ చేయడం.. ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహించడం.. వాటికి తోడు మూవీ టీజర్, ట్రైలర్ అలరించేలా ఉండటంతో సత్యం సుందరం సినిమాపై విడుదలకు ముందే ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తమిళంలో రిలీజ్ అయిన ఒక్కరోజు తర్వాత టాలీవుడ్ లో విడుదలైన సత్యం సుందరం.. మంచి రెస్పాన్స్ అందుకుని తెలుగు రాష్ట్రాల్లో దూసుకుపోతోంది.సోషల్ మీడియాలో కూడా మంచి రివ్యూస్ ఇస్తున్నారు సినీ ప్రియులు. స్క్రీన్ పై నిజ జీవిత కథను చూస్తున్నామా అన్నట్లు నేచురల్ యాక్టింగ్ తో క్యాస్టింగ్ అంతా మెప్పించారని చెబుతున్నారు. కార్తి, అరవింద్ స్వామి తమ భావోద్వేగ భరితమైన నటనతో కట్టిపడేశారని అంటున్నారు. చాలా జ్ఞాపకాలతోపాటు భావోద్వేగాలను నింపుకున్న ఓ అందమైన జీవిత ప్రయాణంలా సినిమా సాగిందని అంటున్నారు. ముఖ్యంగా మూవీ కాన్సెప్ట్ అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందని అభిప్రాయపడుతున్నారు.నవల లాంటి కథను అదే ఫీల్ తో అందమైన సినిమాగా తెరకెక్కించారని, దర్శకుడు ప్రేమ్‌కుమార్ తన టాలెంట్ ను మరోసారి ప్రూవ్ చేసుకున్నారని చెబుతున్నారు. అయితే సత్యం సుందరం మూవీ తెలుగులో సాలిడ్ ఓపెనింగ్స్ రాబట్టినట్లు తెలుస్తోంది. తొలిరోజు మార్నింగ్ అండ్ మ్యాటీ షోలు మంచి ఆక్యుపెన్సీ సంపాదించుకున్నాయి. సినిమాపై పాజిటివ్ మౌత్ టాక్ బాగా స్ప్రెడ్ అవుతుండడంతో ఈవెనింగ్, నైట్ షోలకు చాలా చోట్ల హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి.డబ్బింగ్ మూవీలా కాకుండా.. స్ట్రయిట్ తెలుగు సినిమాలా అనిపిస్తుండడంతో.. టాలీవుడ్ సినీ ప్రియులు సత్యం సుందరం సినిమాకు బాగా అట్రాక్ట్ అవుతున్నారని తెలుస్తోంది. కాబట్టి వీకెండ్ తో పాటు దసరా సెలవులు కూడా వస్తుండటంతో మూవీ మంచి వసూళ్లు సాధిస్తుందని చెప్తున్నారు. ఫస్ట్ డేకు మించి సెకండ్ డే(ఆదివారం) కలెక్షన్స్ ఉంటాయని అంచనా వేస్తున్నారు. మరి సత్యం సుందరం మూవీ.. తెలుగులో ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# విశ్వక్ మెకానిక్ రాకీ.. కాస్త ఆలస్యంగానే..



యంగ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ నటించిన 'మెకానిక్ రాకీ' మూవీ షూటింగ్ కంప్లీట్ చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. రవితేజ ముళ్ళపూడి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రామ్ తాళ్ళూరి ఈ సినిమాని నిర్మించారు. కమర్షియల్ ఎంటర్టైనర్ గా సిద్ధమవుతోన్న ఈ సినిమాలో విశ్వక్ సేన్ కి జోడీగా మీనాక్షి చౌదరి నటించింది. విశ్వక్ సేన్ నుంచి ఈ ఏడాది రాబోయే మూడో సినిమా 'మెకానిక్ రాకీ' కావడం విశేషం.భారీ బడ్జెట్ తో ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. నిజానికి దీపావళి కానుక అక్టోబర్ 31న 'మెకానిక్ రాకీ' చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ గతంలో ప్రకటించారు. అయితే ఇప్పుడు రిలీజ్ డేట్ వాయిదా పడినట్లు టాక్ వినిపిస్తోంది. కచ్చితంగా ఈ సినిమాతో కమర్షియల్ బ్లాక్ బస్టర్ అందుకుంటాననే కాన్ఫిడెన్స్ తో విశ్వక్ సేన్ ఉన్నారు. మూవీ ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. అయితే ఈ చిత్రానికి పోటీగా దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్' మూవీని రిలీజ్ చేయబోతున్నారు.పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఈ మూవీ తెరకెక్కుతోంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రెడీ అవుతోన్న ఈ సినిమాని సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చిన టీజర్, సాంగ్ ఆకట్టుకున్నాయి. కాన్సెప్ట్ ఏదో ఇంటరెస్టింగ్ గా ఉందనే అభిప్రాయం పబ్లిక్ లోకి వెళ్ళింది. 'లక్కీ భాస్కర్', 'మెకానిక్ రాకీ' సినిమాలు రెండు మీడియం రేంజ్ మూవీస్ గానే వస్తున్నాయి.దీపావళి రేసులో ఈ రెండు ప్రేక్షకుల ముందుకొచ్చిన పెద్ద నష్టమేమీ ఉండదు. అయితే 'మెకానిక్ రాకీ' మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉండటంతో రిలీజ్ డేట్ ని వాయిదా వేసినట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. రీసెంట్ గా ఈ మూవీ నుంచి విశ్వక్ సేన్ పోస్టర్ ఒకటి రిలీజ్ చేశారు. ఇందులో రిలీజ్ డేట్ ని మేకర్స్ తొలగించారు. దీంతో మూవీ వాయిదా పడటం గ్యారెంటీ అనే మాట బలంగా వినిపిస్తోంది.త్వరలో రిలీజ్ డేట్ ని మళ్ళీ ఎనౌన్స్ చేస్తారని అంటున్నారు. నవంబర్ 7న మేగ్జిమమ్ ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ఛాన్స్ ఉండొచ్చనే టాక్ నడుస్తోంది. ఏది ఏమైనా 'మెకానిక్ రాకీ' సినిమాతో మంచి కమర్షియల్ సక్సెస్ అందుకోవాలని కసితో విశ్వక్ సేన్ ఉన్నారు. ఈ ఏడాది అతని నుంచి వచ్చిన 'గామి' మూవీ కమర్షియల్ హిట్ అయ్యింది. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' బ్రేక్ ఈవెన్ టార్గెట్ ఫినిష్ చేసి డీసెంట్ టాక్ తో సరిపెట్టుకుంది.

# మహారాణిగా రీతు వర్మ.. స్వాగ్ చూపిస్తుందా?



క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరియర్ స్టార్ట్ చేసిన తెలుగమ్మాయి రీతు వర్మ 'నా రాకుమారుడు' మూవీతో హీరోయిన్ గా మారింది. తరువాత 'పెళ్లి చూపులు' సినిమాతో హీరోయిన్ గా కమర్షియల్ బ్రేక్ అందుకుంది. అప్పటి నుంచి ఈ బ్యూటీ రెగ్యులర్ గా మూవీస్ చేస్తూ వస్తోంది. తెలుగుతో పాటు, తమిళ్, మలయాళీ భాషలలో కూడా రీతు వర్మ హీరోయిన్ గా రానిస్తోంది. అయితే ఆమె తెలుగులోనే ఎక్కువ సినిమాలు చేసింది. గ్లామర్ రోల్స్ చేయకపోయిన కూడా రీతు వర్మ హీరోయిన్ గా తనదైన ముద్ర వేసుకుంది.ఆమె చివరిగా గత ఏడాది 'మార్క్ ఆంటోనీ' సినిమాలో విశాల్ కి జోడీగా నటించింది. తెలుగులో చిన్న హీరోల నుంచి మీడియం రేంజ్ స్టార్స్ వరకు అందరితో రీతు వర్మ మూవీస్ చేస్తోంది. శర్వానంద్, నాని, నాగశౌర్య లాంటి స్టార్స్ తో కూడా జతకట్టింది. ఇదిలా ఉంటే ఆమె శ్రీవిష్ణుకి జోడిగా నటించిన 'స్వాగ్' మూవీ అక్టోబర్ 4న ఈ మూవీ రిలీజ్ కాబోతోంది. హసత్ గోలీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ డిఫరెంట్ కాన్సెప్ట్ తో రెండు టైం లైన్స్ లో ఉండబోతోంది.ఈ సినిమాలో రీతు వర్మ రెండు వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్ లో నటిస్తోంది. అందులో స్త్రీస్వామ్య పాలన చేసే వింజామర వంశ మహారాణి రుక్మిణీ దేవి పాత్ర ఒకటి. పురుషాధిక్యంపై ధిక్కార స్వరం వినిపించే క్యారెక్టరైజేషన్ తో రీతు వర్మ పాత్ర ఉండబోతోందని తెలుస్తోంది. ఆమె కెరియర్ లో చేస్తోన్న చాలా బలమైన క్యారెక్టర్స్ లలో ఇది ఒకటనే మాట వినిపిస్తోంది. స్వాగ్ మూవీలో రీతు వర్మ క్యారెక్టర్ హైలైట్ అవుతుందని మేకర్స్ చెబుతున్నారు.కెరియర్ లో ఫస్ట్ టైం పెర్ఫార్మెన్స్, వేరియేషన్ కి స్కోప్ ఉన్న పాత్రని స్వాగ్ చిత్రంలో చేస్తున్నట్లు చెప్పింది. ఈ మూవీ సక్సెస్ అయితే కచ్చితంగా సౌత్ లో ఆమె ఇమేజ్ అమాంతం పెరిగిపోతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్ గా 'స్వాగ్' సినిమాని తెరకెక్కించారు. వింజామర మహారాణిగా రీతు వర్మ పెర్ఫార్మెన్స్ ఈ చిత్రంలో ఉంటుందనే ఆసక్తి అందరిలో నెలకొని ఉంది.ఇదిలా ఉంటే రీతువర్మ 'మోడ్రన్ లవ్ హైదరాబాద్', 'మోడ్రన్ లవ్ చెన్నై' సిరీస్ లతో డిజిటల్ ఆడియన్స్ కి కూడా చేరువ అయ్యింది. ప్రస్తుతం హాట్ స్టార్ ఒరిజినల్ వెబ్ సిరీస్ లో కూడా రీతు వర్మ నటిస్తోందని టాక్ వినిపిస్తోంది. అలాగే తెలుగు తమిళ్ భాషలలో కొన్ని సినిమాలు డిస్కషన్ దశలో ఉన్నట్లు తెలుస్తోంది.

# భాగమతి.. ఉన్నట్లా లేనట్లా?



అనుష్క శెట్టి కెరియర్ లో సోలోగా 'అరుందతి' తర్వాత బెస్ట్ మూవీ అంటే 'భాగమతి' అని చెప్పొచ్చు. 'బాహుబలి 2' తర్వాత థియేటర్స్ లోకి వచ్చిన ఈ సినిమా ఏకంగా 50 కోట్లకి పైగా కలెక్షన్స్ సొంతం చేసుకుంది. ఈ సినిమాలో ఆమె రెండు వేరియేషన్స్ లో నటించి తన పెర్ఫార్మెన్స్ తో మెస్మరైజ్ చేసింది. అశోక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ మూవీ తర్వాత డైరెక్టర్ అశోక్ 'భాగమతి' చిత్రాన్ని హిందీలో 'దుర్గావతి' పేరుతో రీమేక్ చేశారు. ఆ మూవీ డిజాస్టర్ అయ్యింది.తరువాత హిందీలో ఓ రొమాంటిక్ కామెడీ మూవీ చేశాడు. ఇది వర్క్ అవుట్ కాలేదు. దీంతో మరల తెలుగులోకి వచ్చి 'భాగమతి' సీక్వెల్ ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే అనుష్క ఈ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. యూవీ క్రియేషన్స్ ఈ సీక్వెల్ ని నిర్మించనున్నారు. 'భాగమతి' కంటే పవర్ ఫుల్ గా ఈ సీక్వెల్ స్టోరీ ఉంటుందనే మాట వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతుందని తెలుస్తోంది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో డైరెక్టర్ అశోక్ ఈ సీక్వెల్ పై స్పష్టత ఇచ్చారు. మూవీ ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతుందని కన్ఫర్మ్ చేశారు. ఈ సినిమాలో కథాంశం చాలా అద్భుతంగా ఉంటుందని, అనుష్క క్యారెక్టర్ ని కూడా చాలా పవర్ ఫుల్ గా డిజైన్ చేసినట్లు చెప్పారు. అయితే ఈ సినిమా గురించి మరో ఇంటరెస్టింగ్ ప్రచారం కూడా నడుస్తోంది. నిజానికి అనుష్క ఈ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కూడా స్క్రిప్ట్ పూర్తిగా వినలేదంట. స్క్రిప్ట్ అంతా విన్నాక నచ్చితేనే చేస్తానని చెప్పినట్లు టాక్.అందుకే అశోక్ టీమ్ ఇప్పుడు స్క్రిప్ట్ ని పర్ఫెక్ట్ గా సిద్ధం చేసే పనిలో ఉన్నారని అంటున్నారు. త్వరలో ఈ మూవీ సీక్వెల్ కి సంబందించిన ఎనౌన్స్ మెంట్ వచ్చే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఇదిలా ఉంటే అనుష్క ప్రస్తుతం క్రిష్ దర్శకత్వంలో ఫీమేల్ సెంట్రిక్ మూవీ ఒకటి చేస్తోంది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. దీంతో పాటు మలయాళంలో ఒక పాన్ ఇండియా చిత్రానికి కమిట్ అయ్యింది. టోవినో థామస్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు.పీరియాడికల్ జోనర్ లో ఈ సినిమా తెరకెక్కుతోంది. గత ఏడాది 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' అనుష్క నుంచి ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ సూపర్ హిట్ అయ్యింది. దీని తర్వాత గ్యాప్ తీసుకోకుండా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలని అనుష్క లైన్ లో పెట్టింది.

# డిసెంబర్ నుంచి వారసుడు బరిలోకి!





నటసింహ బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ ఖరారైన సంగతి తెలిసిందే. ఇదే సినిమాతో బాలయ్య చిన్న కుమార్తె తేజస్వీని నిర్మాణ రంగంలోకి అడుగు పెడుతున్నారు. సుధాకర్ చెరుకూరి తో కలిసి నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రారంభోత్సవం ఎప్పుడు? అన్నది కొన్నిరోజులుగా అభిమానుల మధ్య నలుగుతోంది. దసరా సందర్భంగా లాచ్ అయ్యే అవకాశాలున్నట్లు ప్రచారం సాగుతోంది.సినిమా ప్రారంభోత్సవానికి దసరా మంచి సమయం అయిన నేపత్యంలో బాలయ్య మంచి గడియలు చూసుకుని అప్పుడు ముహూర్తం పెట్టి ఉంటారని అంతా గెస్ చేస్తున్నారు. అయితే ఈసినిమా ప్రారంభోత్సవం గురించి బాలయ్య ఐఫా అవార్డుల కార్యక్రమంలో అప్ డేట్ ఇచ్చారు. డిసెంబర్ లో సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందన్నారు. అంటే మోక్షజ్ఞ డిసెంబర్ నుంచి బరిలోకి దిగుతున్నాడని తేలిపోయింది.ఇప్పటికే మోక్షజ్ఞ లుక్ పరంగా మేకోవర్ అయిన సంగతి తెలిసిందే. స్లిమ్ లుక్ లో చాక్లెట్ బోయ్ లా ఉన్నాడు. మోక్ష అమ్మాయిల గుండెల్లో రాకుమారుడు అయ్యేలా ఉన్నాడనే ప్రశంసలు అందుకున్నాడు. అయితే ఈ సినిమా కథ ఆధ్యాత్మికతను ఆధారంగా చేసుకుని ప్రశాంత్ వర్మ రాసుకున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇండియాకి ఈసినిమా కనెక్ట్ అవ్వాలంటే? అలాంటి అంశం తప్పనిసరి అని ఇప్పటికే రెండు సినిమాలు రుజువు చేసాయి.కార్తికేయ-2, హనుమాన్ సినిమాలు పాన్ ఇండియా అలా సక్సెస్ అందుకున్నవే. బాలయ్య అఖండ కూడా హిదుత్వం కాన్సెప్ట్ కావడంతో టీవీ ద్వారా నార్త్ ఆడియన్స్ బాగా రీచ్ అయింది. అందుకే ప్రశాంత్ వర్మ ఆ లాజిక్ ని విడిచి పెట్టడం లేదు. ఆపాయింట్ ని బేస్ చేసుకునే తన యూనివర్శ్ నుంచి రిలీజ్ అవుతున్న చిత్రంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని దాదాపు 100 కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.

# సత్యదేవ్ జీబ్రా.. టీజర్ ఎలా ఉందంటే?




టాలీవుడ్ యాక్టర్ సత్యదేవ్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. చిన్న చిన్న క్యారెక్టర్లు చేస్తూ కెరీర్ స్టార్టింగ్ లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ఆ తర్వాత హీరోగా మారి ఉమామహేశ్వర ఉగ్రరూపస్య, కృష్ణమ్మ, బ్లఫ్ మాస్టర్ వంటి వైవిధ్యభరితమైన సినిమాల్లో యాక్ట్ చేసి మెప్పించారు. ఒక్కో సినిమాతో తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకుని సత్తా చాటుతున్నారు. ఇప్పుడు మల్టీస్టారర్ మూవీ జీబ్రాతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు.ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో కన్నడ స్టార్ డాలీ ధనుంజయ మరో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై SN రెడ్డి, S పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవల మోషన్ పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. అదే జోష్ తో తాజాగా టీజర్ ను రిలీజ్ చేశారు మేకర్స్.టీజర్ ప్రకారం.. మూవీలో లవ్ స్టోరీ, కామెడీతో పాటు ఓ థ్రిల్లింగ్ ఎలిమెంట్ కూడా ఉండబోతున్నట్టు క్లారిటీగా తెలుస్తుంది. మూవీ స్టోరీ లైన్ రివీల్ చేయకుండా.. ఇంట్రెస్టింగ్ గా టీజర్ ను కట్ చేశారు. మూవీపై హైప్ క్రియేట్ చేశారు. టీజర్ లో సత్యదేవ్ చాలా అట్రాక్టివ్ గా కనిపించారు. వివిధ షేడ్స్ ఉన్న రోల్ లో మూవీలో కనిపించనున్నట్లు ఈజీగా తెలుస్తోంది. మరోసారి తన టాలెంట్ ను నిరూపించుకుంటారని అర్థమవుతుంది.డాలీ ధనుంజయ కూడా తన పాత్రలో డైనమిక్ గా కనిపించారు. సత్యదేవ్ తో కలిసి బ్లాక్ అండ్ వైట్ షేడ్స్ లో అలరించారు. సునీల్, సత్యరాజ్, ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిసినాటో, సత్య రోల్స్ ను కూడా రివీల్ చేశారు మేకర్స్. డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ ప్రతి రోల్ ను పర్ఫెక్ట్ గా రాసుకున్నారు. టీజర్ లో ఇంట్రెస్టింగ్ గా చూపించారు. రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలైట్ గా నిలిచింది.స్టార్ కాస్టింగ్ తోపాటు సినిమాను రిచెస్ట్ ప్రొడక్షన్స్ వాల్యూస్ తో రూపొందించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న మూవీని అక్టోబర్ 31న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. దీపావళి కానుకగా తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు. సత్యదేవ్ కు ఇదే మొదటి పాన్ ఇండియా సినిమా కావడం విశేషం. మరి ఆయన ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com